క్రొత్త కట్టడములకున్ను, Remodelling కట్టడములకున్ను, ప్లానులు, ఎస్టిమేటులు, తయారు చేసి ఇవ్వబడును.
Apply to:
A. D. DEVARAJULU,
Building Plan Designer,
11, Vanniar Street, MADRAS. 21

316175

ఆంధ్రపత్రిక.

నెలకు రూ 500 లు సంపాదించుడు.
ఫ్యాన్సీ మార్కెట్, హోల్డాల్స్, టోలుసూటుకేసులు, చెప్పులు, పాదరక్షలు, స్టాంపులు కలెక్షన్, టిన్నర్సులు వగైరా ప్రతి పట్టణములోనూ, నగరములోను ఉచితముగా పంచిపెట్టు స్కీము ప్రవేశపెట్టగలిగి, కష్టించి పాటుపడగల ఏజెంట్లు కావలెను.
ఏజన్సీవరతులకు కాంపిల్సుకు యీ క్రింద వారికి వ్రాయుడు.
A. C. CORPORATION,
No. 243, Cawnpore.

The Andhra Patrika, Madras. } Regd No. 1118. Vol. 33 MONDAY 7th October 1946 No. 158 వెల ఒకఅణా { Founder: K. Nageswara Rao.

3-30 గంటల సేపు జిన్నా నెహ్రూల దీర్ఘ సంభాషణ

మెయిల్ ప్రమాదానికి గురిఅయినవారి హృదయ విదారక గాథలు

తిరుపతి యాత్రికుల విషాదాంతం

రైళ్లు ఢీకొన్నప్పుడు బ్రహ్మాండమైన ధ్వని

ఒంగోలు, అక్టోబరు 5: కలకత్తా మెయిలు ప్రమాదంలో యింకా కొన్ని వివరాలు తెలియవచ్చాయి. యింజను ప్రక్కనే పార్శిల్‌వాను వుండటంవల్ల కొంత వుపయోగించింది. మొదటి రెండు పెట్టెలలో ప్రయాణము చేయుచున్న కొందరు అదృష్టవంతులు ప్రమాదమునుండి దైవానుగ్రహమువల్ల బయట పడ్డారు. యితర పెట్టెలలో అక్కడక్కడ పెట్టెలు పడి, కొద్దిగాయాలు కొంతమందికి తగిలినవి.

బండి ఢీకొనినపుడు బ్రహ్మాండమైన ధ్వని గలిగింది. మంటలు చాలాసేపు వుండినవి. మొదటిపెట్టెలో ఒకరు నిద్రపోవు స్థితిలో వున్నాడు. అతను దొర్లి దైవికముగా ఒక యినుపకమ్మిని పట్టుకొని మతిలేని స్థితిలోవుండి రక్షింపబడ్డాడు. కొద్దిగాయాలు మాత్రమే తగిలినవి. సురక్షితముగా పట్టణంలో తిరుగుతున్నాడు. యింకొక పెట్టెలో ఒకరు పైబర్తుమీద పండుకొనగా అదురుకు పైకిఎగిరి ఎదురుగావున్న బర్తుమీద పడ్డాడు. గాబరాగా లేచి మెల్లగా సురక్షితంగా బయటకు వచ్చాడు. ఒకపిల్లకు తల్లిదండ్రు లిద్దరు చనిపోయారు. గుర్తు ఎరింగినవారు పిల్లను తమతో తీసుకొని వెళ్లారు.

ఎక్సైజు సబ్‌ఇన్‌స్పెక్టరు ఒకరు మరణించాడు. భార్య, ముగ్గురు పిల్లలు మద్రాసులో వీరిని జీవించియుండగా చూశారు. యిక్కడకళేబరాన్ని చూడవలసివచ్చింది. ఆయన భార్యా బిడ్డలను ఆడవాండ్ల పెట్టెలో ఎక్కించి తాను వేరు పెట్టెలో ఎక్కి యీ ప్రమాదంలో మరణించాడు.

తిరుపతినుండి 6 గురు మగవారు, యిరువురు స్త్రీలు ప్రయాణం చేశారు. యీ మొగవారంతా మరణించారు. ఆడవారు బయటపడ్డారు. పసుపు గుడ్డలు కట్టుకొనిన ఒకరు మరణించారు, వ్యక్తి ఎవరో తెలియటంలేదు.

కొంతమంది నిద్రలోనే చనిపోయారు. అనేకులు గంటల పర్యంతము కొట్టుకొని ప్రాణాలు వదిలారు. వేలకొలది జనం దృశ్యాలనుచూచి పోతున్నారు. శవముల విపరీత ఆకారములు చాలమంది చూడలేక భయపడి దూరంగా పోతున్నారు. ధ్వంసమైన పెట్టెలన్నీ మూడవ తరగతి పెట్టెలగుట వల్లను మెయిలు కాబట్టి అమితరష్‌గా వుండికందువల్ల చాలమంది మరణించారు. 40 మందికి పైగా లెక్క తేలుతున్నది. పూర్తి మరణాల వివరాలు పెట్టెలను లేవనెత్తినగాని తేలుట దుర్లభము. డ్రైవరు నిపుణతవల్లనే యింకా జరుగవలసిన ఘోరప్రమాదం తప్పిందను కొంటున్నారు.

రైళ్లు ఢీకొనగానే గూడ్సు వాగనులు విడిపడి కొన్ని ఔటరు సిగ్నల్ వరకు వెళ్లిపోయినవి. ఆవులు వాగనులోనుండి దుమికి కొన్నింటికి గాయాలు తగిలినవి. ఒకటి మరణించినట్లు తెలుస్తున్నది.

రెండు బుట్టలు చిక్కినవి. అనేకమంది మతిభ్రమజెంది సమాధానంగూడ యివ్వలేని స్థితిలోవుండి, ధోరణి మాటలు మాటలాడుతున్నారు. చనిపోయినవారిలో ఒకరిచేతికి గడియారంవుంది. గడియారం గ్లాసుకూడ పనులేదు. కాని వ్యక్తిమాత్రం మరణించాడు. ఒకశవముమీద నుండి పెట్టెలు లేవనెత్తేవరికి వికృతి ఆకారముతో ముందుకు దుమికినట్లుగా వచ్చింది. ప్రక్కనున్నజనం భయభ్రాంతులయ్యారు. పాములు అనేకులు తమకంతోచినవిధంగా గాయపడ్డవారికి, బంధువులకు, వస్తువులుపోయిన వారికి సర్వవిధముల సహకారం చేస్తున్నారు. అమెరికన్ ఆసుపత్రి గవర్నమెంటు ఆసుపత్రి రామకృష్ణాగారి ఆసుపత్రిలో గాయపడినవారిని

(2-వ పేజీ చూడుడు)

ఇండొనీసియాలో సైన్య సమీకరణ

రిపబ్లికన్ పత్రిక హెచ్చరిక

బటేవియా, అక్టోబరు 5: "పదహారు, 50 సంవత్సరాలమధ్య వయస్సు గలవారిని ఇండోనీసియన్ సైన్యంలోకి, సివిల్ సర్వీస్‌లోకి సమీకరించడం అవసరం" అని ఇండోనీసియా రిపబ్లికన్ పత్రిక 'న్యూస్ బాల్డ్' వ్రాస్తున్నట్లు విశ్వసనీయమైన స్థానాల ద్వారా తెలుస్తున్నది.

"శత్రుదాడులను మన సైన్యమేగాక, మన ప్రజలందరూకూడా ప్రతిఘటించడానికి తయారై వుండాలి," అని కూడా ఈ పత్రిక హెచ్చరిక చేస్తున్నది.

సంప్రతింపుల ఆరంభం

బటేవియా, అక్టోబరు 6: ఇండోనీషియా స్వాతంత్ర్య సమస్యను పరిష్కరించుటకై రేపు బటేవియాలో సమాలోచన సభ జరుగును. ఇండోనీషియా జాతీయ ప్రభుత్వ ప్రధాని డా॥ సుల్తానీ పరీరగారును ఆయన సహచర మంత్రులును చెరిబాను నుండి నేడు బటేవియాకు యీ సభకు హాజరగుటకై విచ్చేశారు. ఈ సభకు ఆస్ట్రేలియా బ్రిటిషు స్థానాలు సమీప సరుగుల కిల్లెన్ను ప్రభువు అధ్యక్షత వహించును.

సయాం: ఇండోచైనా సరిహద్దు సమస్య

అంతర్జాతీయ నిర్ణయానికి ఫ్రాన్సు విముఖత

పారిస్, అక్టోబరు 5: ఇండోచైనా-సయాం సరిహద్దు సమస్యను అంతర్జాతీయ విచారణ ద్వారా పరిష్కరిస్తారనే వార్త నిరాధారమైనదని ఫ్రెంచిప్రభుత్వం అధికార పూర్వకంగా తెలియజేస్తున్నది.

"1914 ఒడంబడికను ఫ్రాన్సు ఏమాత్రం అంగీకరించజాలదు. సయాం ఈఒడంబడికను వదలివేసినే తప్ప ఎట్టివిచారణనూ జరపడానికి వీలుండదు. కాంబోడియా లావోస్ పరగణాలను సయాం కలుపుకొన్న భాగాలను తిరిగి ఇచ్చివేయాలి."

సయాం సరిహద్దు నిబంధనలను ఉల్లంఘించినందున గతమాసంలో ఈ సమస్యను హోగ్ అంతర్జాతీయ న్యాయస్థానంలో విచారణకు తీసుకురావాలని కొన్ని రాయబారాలు జరిగినవి. తర్వాత వీటిని విరమించడమైనది.

బొంబాయి అల్లరులు

అరెస్టులు

బొంబాయి, అక్టోబరు 5: ఈ రోజున బాకుపోట్లవల్ల అయిదుగురు చనిపోయినారు. పదిమందికి గాయాలు అయినవి. ఇంకా ఇద్దరికి రాళ్లదెబ్బలు తగిలినవి.

పయిదోని ప్రాంతాలలో ఒక దేవమందిరానికి నిప్పుపుట్టించడానికి ప్రయత్నము జరుగుతూ ఉండగా సమయానుకూలముగా పోలీసులువచ్చి ఆదేవమందిరము ధ్వంసము అయిపోకుండా కాపాడినారు. ఈరోజున, అపమానస్తులను నూటఅరవైమంది పోలీసులు అరెస్టు చేసినారు. సెప్టెంబరు 1-వ తేదీ లగాయతూ నేటివరకున్నూ 4554 మందిని అరెస్టుచేసినారు. ఒక్కథోర్టు ఏరియాలో ఈరోజున 75 మందిని అరెస్టు చేసినారు.

అక్టోబరు 6-వ తేదీ సాయంత్రము 4 గంటలవరకున్నూ అంతా ప్రశాంతముగానే ఉందని చెప్పవచ్చును. అయితే అక్కడక్కడ రాళ్లురువ్వడము మాత్రము జరిగింది. దాదరులో నిప్పుపుట్టించడానికి ఒక ప్రయత్నము జరిగింది. కాని అదంతగా చెప్పుకోతగిన విషయముకాదు. ఇది తప్ప ఇంకా ఏ ప్రమాదములున్నూ జరగలేదు.

అజాద్; కృపలానీ

వీరిద్దరిదే పోటీ

కాంగ్రెస్ కార్యాలయ ప్రకటన

ఢిల్లీ, అక్టోబరు 6: అఖిలభారత కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శులు యీ క్రిందిరీతిగా ప్రకటించిరి:— జరుగబోవు కాంగ్రెసు మహాసభా సమావేశమునకు అధ్యక్షులుగా ఎన్నుకోబడుటకై (1) మౌలానాఅబ్దుల్‌కలాం ఆజాదుగారున్నూ (2) ఆచార్య బి. కృపాలనీగారున్నూ అభ్యర్థులుగా నున్నట్లు రెండుపేర్లు మాకు నివేదింపబడినవి.

కాంగ్రెసు నిబంధనావళిలోని 15 వ నిబంధనప్రకారముగా, యీ రెండుపేరులను ప్రకటించడమైనది. ఈ ప్రకటన జరిగిన 10 దినములలోగా యీ అభ్యర్థులలో ఎవరైనను పోటీచేయకుండా తమ అభ్యర్థిత్వమును ఉపసంహరించుకొన వచ్చును.

అధ్యక్షుని ఎన్నిక వేర్వేరు రాష్ట్రములలో 20-10-46 తేదీని జరుగగలదు. పై జెప్పిన యిద్దరు అభ్యర్థులలో ఒకరు ఉపసంహరించుకొన్న యెడల, అక్టోబరు 20 తేదీని అధ్యక్షుపదవికి ఎన్నికలు జరుగనేరవు.

'సామ్రాజ్యనౌక మునిగిపోతున్నది'

మాజీ ప్రధాని చర్చిల్ దుఃఖము

బ్లాక్‌పూల్, అక్టోబరు 5: బ్రిటను కన్సర్వేటివుపక్ష సమావేశములో ఉపన్యసించుచూ, విన్‌స్టన్ చర్చిల్ లేబరుప్రభుత్వ భారత విధానమును అతి తీవ్రముగ విమర్శించిరి. "కొద్దికాలములోనే భారత దేశము బ్రిటిషుసామ్రాజ్యమునుండి విడిపోయి కామనువెల్తుకు ప్రతికూల దేశముగా మారునట్లున్నది. మనంవిజయమందిన మరుక్షణనే, రెండువందల సంవత్సరముల దీర్ఘకృషితో, త్యాగములతో మనము కట్టిన సామ్రాజ్యమును చేతులార వదలుకుంటున్నాము. గొప్పదగు ఈ సామ్రాజ్యనౌక ప్రశాంతమగు సముద్రములో మునిగిపోవుచున్నది. దానిని నిలబెట్టవలసినవారు అలాచేయక అనేక బొక్కలు కొడుతున్నారు." అని చర్చిలుగారనిరి.

బ్రిటను భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యమివ్వ నిశ్చయించినందువల్ల భారతదేశం రక్తపాతానికి దారిద్ర్యానికి పాల్బడుతుంది. దూరపుకన్ను ఈ దేశము పెద్దది. అంతకన్న యెక్కువగా అంతరంగిక విభేదములతో నిండియున్నది. దానికి ప్రమాదముతప్పదు. బ్రిటను స్థాపించిన భారత ఐక్యత విచ్ఛిన్నమైపోవును. తాను ఒకప్పుడు రాజకీయములనుండి విరమించదలచితినని, కాని ఇపుడా ఉద్దేశము మార్చుకొంటినని చర్చిల్‌గారు తెలిపిరి. బ్రిటను ఇంత అధికారాధిపత్యమును వదలుకొని నప్పటికికూడా రష్యా తమను విమర్శించుచున్నదనియూ, అమెరికాలోకూడ కొందరు అదే పద్ధతిని అవలంబించుచున్నారనిరి. "ప్రతిదిక్కునా సోవియటు రష్యా తన అధికారమును విస్తరించినది; విస్తరింప ప్రయత్నించుచున్నది. లక్షలమంది ఇతర ప్రజలు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ, క్రెమ్లిన్, కమ్యూనిస్టుపార్టీ నిరంకుశ అధికార శిక్షణక్రిందికి తేబడిరి. మనము మన ధర్మము నిర్వర్తించుట మూలనమనపూర్వజౌన్నత్యమునంతాకోల్పోయి సన్నగిలిపోయినాము. అయినా విమర్శ తప్పడములేదు" రష్యాతో స్నేహమును పెంపుచేకొనుటనుగూర్చి ఈ విధముగ తెలిపిరి. "రష్యాతో ఏర్పడిన యుద్ధకాలన్నేహమును, ఆ దేశము దమపడితనూ, చెనిన్‌గారు చెప్పినట్లు, బెదరింపు యుద్ధములను ఆపితేనూ, సుస్థిరపరచుకోవలెననే మా ఉద్దేశము."

గఫార్‌ఖాన్ ప్రసంగం

పెషావర్, అక్టోబరు 5: మహమంద్ కొండజాతుల వారి ఆహ్వానంపై ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్‌గారు అక్టోబరు 6 తేదీ షాకేదార్ అనే గ్రామానికి వెళ్లి బహిరంగసభలో భారతదేశ ప్రస్తుత రాజకీయ పరిణామాన్ని గురించి ఉపన్యసిస్తాడు. ప్రస్తుత పరిణామంలో కొండజాతులవారు నిర్వహించవలసిన భూమికను సరిహద్దు గాంధి విశదీకరిస్తాడు.

హిందూ-ముస్లిం సమస్య

భోపాల్ పరిష్కార కృషి

వైస్రాయి పంపిన సమాధానంపై నాయకుల సమాలోచన

కాంగ్రెస్‌తో రాజీకుదిరినట్లు త్వరలో లీగ్ అధికార ప్రకటన?

న్యూఢిల్లీ, అక్టోబరు 5: అందరూ అనుకుంటున్న జిన్నా-నెహ్రూ-భోపాల్‌నవాబ్ ముగ్గురి సమావేశమూ ఈ రోజు జరిగింది. మూడున్నరగంటల సేపు సంభాషించుకున్నారు. హిందూ-ముస్లిం ప్రతిష్టంభనకు చెందిన క్లిష్టసమస్యలలో చాలాభాగం సామరస్యంతో పరిష్కారం కాబోతున్నవనే సంతృప్తి ఈ సమాలోచనల వల్ల లభ్యమైంది.

జిన్నా వేసిన కొన్నిప్రశ్నలకు వైస్రాయి సమాధానం పంపించాడనీ భోపాల్ భవనంలో నెహ్రూ-జిన్నాలు సమావేశం కావడానికి ఈ సమాధానమే కారణమనీ ఇక్కడ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ముఖాముఖి సంభాషణలలో ఇద్దరూ కొన్నివిషయాలను తేల్చుకోడానికి ప్రయత్నించినట్లు తెలుస్తున్నది ముస్లింలీగ్ కార్యవర్గ సమావేశం అక్టోబరు 7 వ తేదీ సోమవారంనాడు ఢిల్లీలో జరుగబోతున్నది. ఈ సమావేశానంతరం లీగ్ తన నిర్ణయాన్ని అధికార పూర్వకంగా ప్రకటిస్తుంది.

జిన్నా - నెహ్రూల మరొక సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 5: పండిట్ నెహ్రూ, జిన్నా ఇద్దరూ అక్టోబరు 6వ తేదీ ఆదివారం నాడు కూడా కలుసుకోబోతున్నారని తెలుస్తున్నది.

భోపాల్ కృషి

జిన్నా నెహ్రూలను సమావేశపరచడానికి భోపాల్ నవాబ్ ప్రముఖపాత్రను నిర్వహించాడు. అక్టోబరు 5 వ తేదీన గాంధి, నెహ్రూ, జిన్నాలను తిరిగి కలుసుకొని వారితో సంప్రతించాడు. పండిట్ నెహ్రూ, జనాబ్‌జిన్నా ఇద్దరూ 'బరోడా భవనానికి' వచ్చారు. బరోడా భవనమే భోపాల్ నవాబ్‌గారి నివాసం. ముగ్గురూకలసి విందారగించారు. మూడున్నర గంటలసేపు మాట్లాడుకున్నారు. 'టీ' పుచ్చుకొన్నతర్వాత నెహ్రూ వెళ్లిపోయినాడు. జిన్నా, భోపాల్ నవాబుగారలు ఇద్దరూ ఆతర్వాత కొద్దిసేపు ముచ్చటించుకున్నారు.

ఈ సాయంత్రం సర్దార్ పటేల్ గాంధిజీ వద్దకు వెళ్లాడు.

బరోడా భవనానికి రావడానికిపూర్వం జిన్నా ముస్లిలీగ్ ఉద్యమసంఘ సభ్యులతో సంప్రతించాడు. వైస్రాయి పంపిన సమాధానాన్ని గురించే వీరు బహుశా ఆలోచించి వుంటారు. నెహ్రూతో చర్చ ప్రారంభించకపూర్వమే వైస్రాయి సమాధానం ఎడల లీగ్ ఉద్యమసంఘ సభ్యుల భావాలు ఏవిధంగా వున్నదీ జిన్నా తెలుసుకున్నాడన్నమాట.

"హత్యలు, దోపిడీలు, రైళ్లనాపడం నా "అరాచకా"నికి విరుద్ధమైనవి"

—గాంధిజీ

అహమ్మదాబాదు, అక్టోబరు 6:— ఇన్నాళ్లూ అధిక ప్రయాసకోర్చి, పట్టుదలతో నిర్మించుకొన్న ఉత్తమ నిర్మాణ కార్యక్రమాన్ని, అనాలోచిత నిర్మూలన క్రియల కాలవాలుకాకుండా కాపాడవలసినదని బీహారు సంఘసేవకులను వారిస్తూ "బీహారి నువ్వుకూడానా" అన్నవ్యాసం మహాత్మాగాంధీ నేటిహరిజన్‌లో ప్రకటించారు.

"సత్యాగ్రహ స్వర్ణయుగంలో, అంతచక్కగా ప్రవర్తించిన బీహారు-నేడు ధర్మవిరుద్ధమైన దుష్కృత్యాలతో తనపేరు మాపుకోటం కేవలం విధికృత దౌర్భాగ్యము. ప్రకటించబడుతున్న వార్తలే నిజమైతే, గొలుసులు లాగి రైళ్లు నిలపటం, తత్కారణంగా, రైళ్లు గమ్యస్థానాలాలస్యంగాచేరటం బీహారులోసామాన్యకృత్యమైపోయింది. రైలు ప్రయాణాలకు టిక్కెటులు కొంటం దండగ అని ప్రయాణీకులు తలపోస్తున్నారు. జాతీయప్రభుత్వములో, డబ్బియ్యటం అనవసరమని వీరు వాదిస్తున్నారు. "జై హింద్" శబ్దం దోపిడీలకు, ఖూనీలకు, నినాదంగా పరిగణించబడుతుంది."

"ఇల్లా చెలరేగుతూన్న పుకార్లలో ఎంతమటుకూ నిజమున్నదో నేను చెప్పలేను. చట్టబద్ధ విషయాలకు చట్టవిరుద్ధ విషయాలకు జనులు భేద మెరుగని కొన్ని ప్రదేశాలను బీహారులోనే నెరుగుదును.

ఒక్క బీహారులోనే కాకుండా దేశమంతటా ప్రబలుతోన్న ఈ అరాచకానికంతకూ నేనే కారణమన్న వాదాన్నికూడా నేను ఎరుగుదు. కాని ఆ ఆరోపణలో అర్థం లేదని వేరే నేను చెప్పనక్కరలేదు. నేను ప్రోత్సహించే అరాచకము (అరాచకం అనేందుకు వీలే ఉంటే) దేహానికి పుష్టికరమూ, అవసరమూ అయిన భోజనాన్ని సమకూర్చటం లాంటిది. నా అరాచకానికి సంఘశిక్ష, సంఘనిర్మాణము, సంఘపురోభివృద్ధి, ఆధారభూతమై ఉన్నాయి. అధర్మమూ, హానికరమూ అయిన చట్టాన్నిగాని న్యాయాన్నిగాని ప్రతిరోధించటానికది ఉపయుక్తమైన పద్ధతి. మనము ప్రయాణంచేసే తరగతి టిక్కెట్టు మూల్యమియ్యకుండా ప్రయాణం చేయకుండటమూ, అత్యవసరమైన సమయాలలోతప్ప గొలుసు లాగకుండా ఉండటమూ, మనవిద్యుక్త ధర్మాలై ఉన్నాయి. దోపిడీలు, నిప్పంటించటాలూ, హత్యలు, ఏనాడూకూడా, ఈ "అరాచకం" అనబడ్డ నా ప్రణాళికలో లేవు. నా ప్రణాళిక ఏరీతిగ ఏకొద్ది మందికో తప్ప జనసమూహానికి పనికిరాదన, వాదనకున్న జవాబు, దుష్టాన్నవిషాన్నాలు తింటారన్న భయంతో జనానికి మంచి అన్నమే సేనియ్య రాదంటారా అన్న ప్రశ్నలో ఇమిడి ఉంది

నేను కావాలనే, నా వ్యక్తిగతంగా కనబడే విషయంలోకి దిగానంటే నన్ను సమర్థించుకోటానికి కాదుకాని, బీహారులో ఈనాడు జరుగుతున్నయంటున్న ఘట్టాలు విషం పంచిపెట్టటంగా ఉన్న వన్న విషయాన్ని నచ్చచెప్పటం కోసమనే. అది స్వరాజ్యానికి దోనకాదు. స్వైర నిహారానికి దోవ. స్వతంత్రానికికాదు. నిస్సహాయ పారతంత్రానికే - జీవమార్గంకాదు. ఆత్మహత్యామార్గం. ప్రజకిశోర్ ప్రసాద్ రాజేంద్రప్రసాద్‌ల బీహారు-నేను ఉండి పెరిగిన బీహారు, ఆ బీహారేనా ఈ స్థితికి వచ్చింది."

కాంగ్రెసు పెద్దల సమాలోచనలు

నెహ్రూ, సర్దార్ పటేల్, మౌలానా ఆజాద్ (కాంగ్రెస్ పార్లమెంటరీ ఉపసంఘ సభ్యులు) మహాత్మా గాంధితో నిన్న రాత్రి గంటకు పైగా సంప్రతించారు. జిన్నా-నెహ్రూ సంభాషణలను వీరు సమీక్షచేసుకున్నట్లు తెలుస్తున్నది. 6 తేదీ అపరాహ్ణంకూడా వీరు తిరిగి గాంధిజీని కలుసుకోబోతున్నారు.

పక్షంరోజులలో లీగ్ చేరే సూచన

భోపాల్‌నవాబ్ దౌత్యాన్ని గురించి 'ఓరియంట్ ప్రెస్' ఢిల్లీవిలేఖరి ఈవిధంగా వ్రాస్తున్నాడు:

కాంగ్రెస్-ముస్లింలీగులమధ్య రాజీకుదర్చడానికి భోపాల్‌నవాబ్‌చేసిన కృషి, జరిపిన దౌత్యం ఫలించినట్లే తెలుస్తున్నది. ఇక దాదాపు ఒకపక్షం రోజులలో ముస్లింలీగు కేంద్రప్రభుత్వంలో పాల్గొనబోతున్నదని భోపాల్‌నవాబ్‌గారి సన్నిహితవర్గాలలో ఒకడు తెలియజేస్తున్నారు. తేల్చుకోవలసిన ముఖ్యవిషయాలన్నీ తేలిపోయినవి. స్వల్పాంశాలుమాత్రమే మిగిలివున్నవి; వాటినీ జిన్నా-నెహ్రూ-భోపాల్ నవాబ్ ఈమధ్యనే సమావేశమై పరిష్కరిస్తారు.

నిన్న భోపాల్ నవాబుగారు సీలువేసిన కవరులో ఒక ఉత్తరాన్ని జిన్నాగారికి పంపించారు. నెహ్రూ, గాంధి, వైస్రాయిలతో తాను ఇప్పటివరకు జరిపిన సంభాషణల వివరాలన్నిటినీ భోపాల్ నవాబుగారు జిన్నాకు ఈ ఉత్తరంద్వారా నివేదించి వుంటారు.

కేంద్రప్రభుత్వ ఉపాధ్యక్ష పదవిలో ఎవరు వుండాలనే సమస్యన్ను కాంగ్రెస్-లీగు నాయకులు ఒకవిధంగా పరిష్కారం చేసుకున్నట్లే తెలియవస్తున్నది. ఒకసంవత్సరంపాటు హిందువును మరొక సంవత్సరంపాటు ముస్లిమును నియోగించుకోవలెనన్నదే ఈ పరిష్కారం.

ఇకపోతే జాతీయ ముస్లిం నియామకం విషయం. ఉభయపక్షాలకూ ఏవిధమైన అన్యాయమూ జరగకుండా ఈ విషయంలో ఒకరాజీపద్ధతిని అనుసరించ దలచినట్లు తెలుస్తున్నది.

జకీర్ హుస్సేన్ లాంటి జాతీయ ముస్లిమును కాంగ్రెస్-లీగులతో సంప్రతించిన-తర్వాత నియమించినట్లయితే ఏ పక్షానికీ ఆక్షేపణగాని, ఇబ్బందిగాని వుండదని వినవస్తున్నది.

క్రొత్త రాజ్యాంగం ఏర్పడేలోపుగా ఈ కేంద్ర ప్రభుత్వంలో ఏవిధమైన మార్పులూ జరగకూడదన్నది మరొక మతముగా కనిపిస్తున్నది. మైనార్టీవర్గాల ప్రతినిధులను రెండు పక్షాలవారితో సంప్రతించిన మీదనే నియమించవలసి వుంటుంది. జిన్నాగారు బహుశా ఈ కేంద్ర ప్రభుత్వంలో చేరరని తెలుస్తున్నది.

ఖాదీలో నమ్మకం లేకపోతే ఒక్కరూపాయికూడావెచ్చించవద్దు

'హరిజన్'లో గాంధిజీ వివరణ

అహ్మదాబాదు, అక్టోబరు 6: "జాతీయ ప్రభుత్వాలు ఖద్దరుకు భవిష్యత్తు లేదని, ఉండగూడదనీ తలపోసేటట్లయితే ఎ. ఐ. యస్. ఎ. వారు ఖర్చుపెట్టిన పద్ధతుల మీద ఒక్క రూపాయికూడా వాళ్లు ఖర్చు పెట్టేందుకు వీలులేదు. అల్లాకాకుండా ఎ. ఐ. ఎస్. ఎ. వారితోపాటు నమ్ముతూన్న వాళ్లయితే, కొంతమందరనష్టమైనాకూడా, తమతమ కోటాలను వదలుకోవాలి" అంటూ మహాత్మాగాంధి నేటి హరిజన్‌లో "చేనేత-మిల్లునేత" అన్న వ్యాసంలో వ్రాశాడు.

"ఇండియాలో రాష్ట్రమంత్రిత్వాలు ఏర్పడకముందు ఒకప్పుడు, రాష్ట్రాలకు ఇచ్చిన కరుళ్లకోటా,-ఆరాష్ట్రం తిరగకొట్టినట్లయితే, ఇంకోరాష్ట్రానికి ఆకోటా బదిలీచేయబడుతూండేదని విన్నాను. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు ముమ్మరంగా పనిచేస్తూన్నాయిగనుక, ఈ ప్రభుత్వాలు కొత్తమిల్లులను కట్టనిస్తూ, దేశమొత్తంమీద చేనేతను పెంపొందించడానికి రెంటికీ సమన్వయమాతుందా అన్న ప్రశ్న బయలుదేరింది.

ఖద్దరుకు ప్రోత్సాహము మనస్ఫూర్తిగా ఇయ్యాలంటే ఇది ఎంతమాత్రమూ కుదరదని నేను ఘంటాపథంగా చెప్తున్నాను.

ఇండియా కంతకీ కోటా అనటంలో ఇండియాకు కావలసిన గడ్డకు మిల్లులు మాత్రమే సప్లయిచేయగలవనే, తప్పకుండా చెయ్యాలనే, ఖద్దరు నియమమున్ను ఏ కొద్ది మందికో వడికేందు కవకాశమియా

(2-వ పేజీ చూడుడు)

ప్రకటన

మెసర్స్ బిన్నీ అండ్ కో.,
(మద్రాసు) లిమిటెడ్., వారు విశాఖపట్టణములో తమ బ్రాంచి ఆఫీసును తిరిగి తెరచినారు. ఉత్తర సర్కారులు - దక్షిణ మండలములనుండి యీ క్రింది వాటి కొరకు యెంక్వయిరీలను సంతోషముగా గమనించెదరు.

పెయింట్లు; ఎనామెల్స్; వార్నీషులు; డిస్టెంపర్సు; ఎల్లవిధమైనతుల్లలేము (లిన్సీడు ఆయిల్); లిక్విడ్ వార్నీషులు; ఆయిల్ ఇంజనులు; బెల్టింగులు; బాల్ అండ్ రోలర్ బేరింగులు; గ్రీజు; హార్డ్వేరులు; సైకిళ్లు; ఎలక్ట్రికల్సు; ఎలక్ట్రిక్ వెల్డింగు స్లాంటన్సు; "సైట్ ఫీడ్" (Sight Feed) అనే లుబ్రికేటర్లు మరియు ఇంజక్టర్" అన్నీ అనిలైన్ వెల్డింగు అండ్ కటింగు ఎక్విపుమెంట్; పంపులు; అన్నీ పనులకు పనికివచ్చే టూలు—ఎస్. ఎస్. అండ్ ఎస్టెస్టీల్; వాటర్ ప్యూరిఫికేషన్, ప్లాంట్ మరియు ఫిల్టర్సు; ఎలక్ట్రికల్ మెషినరి మరియు పరికరములు పైరింగు; ఎలక్ట్రిక్ బల్బులు మున్నగునవి; రబ్బర్ గ్లోవులు; హస్తకవచములు, షీటింగు, హోసుపైపులు; రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ (కమర్షియల్ అండ్ డొమెస్టిక్); టార్పాలిన్లు; మోకులు (సిసాల్, నార, జనపనార మరియు నూలు) హెల్డుకార్డు, షాప్ ప్రెస్సు, జ్యూట్ గాన్కెటింగు.

ఉత్తర సర్కారులు, దక్షిణమండలముల వారు యీ క్రింది చిరునామాకు వారికి కావలసిన వానిని గురించి వివరముగా వ్రాసిన యెడల శ్రద్ధతో పరిశీలించి వెంటనే గమనింపబడును.

మెసర్సు బిన్నీ అండ్ కో,
(మద్రాసు) లిమిటెడ్,
విశాఖపట్టణము.

ప్రకటన

సర్వాపురం డి॥ మునసబ్ కోర్టులో
S. c. 180/46.

వాది: రేకపల్లి బంగారయ్య
ప్రతివాది: నికోలాస్ పీటర్ సన్.

ఈదావా నోటీసులు ప్రతివాదిపై

సబు సర్వీసుద్వారా అమలు నిమిత్తము 11-10-1946 తేదికి వాయిదా వేయబడినందున ఆరోజున హైకోర్టువారి యెదుట ప్రతివాది హాజరై దావాకు ఆక్షేపణ తెలుపుకొనేది.

సర్వాపురం. 30-9-46. } టి. కె. వాసుదేవాచారి, వాది న్లీడరు.

టెండరు

గవర్నమెంటు
ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు.

రాజమహేంద్రవరము సబ్‌స్టేషనులో యీక్రింది కట్టడములు కట్టుటకు, యీక్రింది సంతకముదారునకు 1946-వ సం॥ నవంబరు 7-వ తేది మధ్యాహ్నము 3 గంటల లోపుక చేరునట్లుగా సీలుచేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

(1) 2 E టైప్ క్వార్టర్లు గల 3 బ్లాకులు.
(2) 2 F టైప్ క్వార్టర్లు గల 5 బ్లాకులు.
(3) 2 G టైప్ క్వార్టర్లు గల 5 బ్లాకులు.
(4) సింగిలు F టైప్ క్వార్టర్లుగల ఒక బ్లాకు
(5) ఒక గారేజి.

రూ 9/-లు, రూ 2/-లు చెల్లించి క్రమముగా టెండర్లు మొత్తపు పెద్దయ్యలు యీక్రిందివారి ఆఫీసులనుండి పొందవచ్చును.

(1) ఈక్రింది సంతకముదారు.
(2) ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ట్రాన్సమిషన్ లైన్ కన్‌స్ట్రక్షన్, ఏలూరు.
(3) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. గోదావరి సెంట్రల్ డివిజన్, భువనేశ్వరము.

భువనేశ్వరములో సకాలమున దాఖలు చేయబడని టెండర్లు గమనించబడవు.

(సం) పి. ఎం. చెంగప్ప,
సూపరింటెండింగు ఇంజనీరు,
30-9-1946. కన్‌స్ట్రక్షన్ బ్రాంచి.
నెం. 22, నార్త్ టేలి రోడ్డు, మదరాసు.

వేలము అమ్మకము

ఆవడి (అల్మడి) మోటారు వెహికిల్సు డిపోద్వర 1946 అక్టోబరు 7, 8, 9 తేదులలో మిగిలిపోయినబండ్ల వేలము అమ్మకము జరుగును.

బరువులు, సామాన్లు మోసేబండ్లు	
చెవర్ లెట్ 3 టన్నుల్లు	50
మోటారుసైకిళ్లు	25
జీప్సు విల్లీస్/ఫోర్డు	170
స్పేవలిస్టు సెహిక్కిల్సు	109

డిప్యూటీ రీజియనల్ కమిషనర్ ఆఫ్ డిస్పోజల్సు, మద్రాసువారి ఇన్‌స్ట్రక్షన్సు క్రింద రోజూ ఉదయము 9-30 నుండి మధ్యాహ్నం 12 గం॥వరకు, మధ్యాహ్నం 1-30 నుండి 3-30 గం॥వరకు అమ్మకము జరుగును. అమ్మకమునకు సంబంధించిన ప్రత్యేక వివరములు, వివరములు మున్నగువానికి యీక్రిందివారికి వ్రాయవచ్చును. చారీ తోళ్ళ, గవర్నమెంటు వేలదార్లు, 746 ట్రిప్లికేన్ హైరోడ్, మద్రాసు.

ఒంగోలు రైలు ప్రమాదం

(1 పేజీ తరువాయి)

చేర్చి, చికిత్స చేయుచున్నారు. మొదటి క్రేను శక్తి చాలదని, పవర్ క్రేనును బెజవాడనుండి తెప్పించారు. ఒక ఆఫీసరు రిశార్డు తీసుకొని రావటానికిపోయి. గాయపడ్డాడు. క్షేమంగా వున్నాడు. యింజను డ్రైవరుయొక్క కుమారుడు బంధువులు దూరప్రదేశములనుండి తంతివార్త నిచ్చి రెండవ ఆప్ మెయిలులో ప్రయాణచేసే డ్రైవరుశవాన్ని ఒంగోలులో చూచారు.

పోస్టల్ తంతిశాఖవారికి పని లెగడం లేదు. వందలకొలది తంతులు పంపుచున్నారు. సిబ్బంది అతి చురుకుగా పనిచేస్తున్నది. పాయింట్సుమన్ ప్రమాదం జరగగానే పరాగై వెళ్లిపోయాడు. ఒంగోలు నుండి వుత్తరదిశకుబోయే అన్ని యింగ్లీషు తెలుగు పత్రికలు, తదితర సామానులు యింజను ప్రక్క పెట్టెలో వున్నందుచేత నష్టమైపోయినవి. మెయిను లైను క్లియర్ అగుటవల్ల బండ్లు నడుస్తున్నవి. పురజనులు, యితర గ్రామస్తులు, ప్రయాణీకులు, స్థానిక సంఘములు, డాక్టర్లు, అధికార అనధికారులు, ప్రతిష్ఠాత్ములు యీకష్ట సమయంలో చేసినసేవ ప్రశంసనీయము. సర్వసౌకర్యాలు చేయుచున్నారు.

చల్లపల్లి రాజా, పర్లాకిమిడిరాజా, పరిశ్రమలశాఖ సంయుక్త డైరెక్టరు ఆద్యంతయ్య ప్రభృతులు ఈ రైలులోనే పైకి వెళ్లుచున్నారు.

గౌ॥ ఆనంద రుక్మిణమ్మగారు (ఆరోగ్యశాఖా మంత్రిణి) వుదయం పాసింజరులో ప్రయాణంచేయుచు యిచట దృశ్యములను పరిశీలించి మరల ప్రయాణమైఅదే రైలులో బెజవాడ వెళ్లినారు.

ఒంగోలుపౌరుల సేవ

రైలుప్రమాదం వార్త తెలియడంతోడనే ఒంగోలువెళ్ళి చూసివచ్చిన మా గుంటూరు విలేఖరి తనకు అనధికారరీత్యా తెలియవచ్చిన సమాచారాలను ఇట్లా వ్రాస్తున్నాడు: ప్రమాదం జరిగినట్లు మొట్టమొదట డా॥ చెరువు రామకృష్ణయ్య, కొజ సత్యనారాయణ, పి. రామచంద్రరావు గార్లకు తెలిసింది. వారు వెంటనే స్టేషన్‌కు పరుగెత్తారు. కటిక చీకటి. ఆర్తుల హాహాకారాలు దీనారావాలు. బక్కగానొక్క హరికేన్ లాంతరు. ఒకే ఒక కాక్ స్టీబుల్. సహాయంచేయడం దుర్ఘటమైంది.

స్థానికాధికారులూ, ఒంగోల్ మకాంలోవున్న పోలీసు సూపరింటెండెంటు ఉదయం 6 గంటలకు ఆప్రదేశానికి వచ్చారు. గవర్నమెంటు డా॥ పొందరలాజస్ 3-30 కు వచ్చాడు.

ఒంగోలు మనిసిపల్ చైర్మన్ ధారా గోపాలశాస్త్రిగారు, కమీషనరు, హెల్తు ఆఫీసరు, రాష్ట్రీయ స్వయం సేవక సంఘమువారు ప్రమాదానికి గురి అయిన వారికి చాలా సేవచేశారు.

సాంబమూర్తి అనే బుకింగ్ క్లార్కు రామకృష్ణయ్యగారికీ, డాక్టర్ బాగ్స్‌కీ ప్రమాదం సంగతి ముందు తెలియచేశాడు. డాక్టర్ బాగ్స్ (అమెరికన్ ఆస్పత్రి) వెంటనే తన ఆస్పత్రిలో కొత్త వారిని చేర్చడానికి ఏర్పాటుచేసి, నీటి ఎలక్ట్రికల్ కంపెనీవారికి నీరు పంపుచేసుకోడానికి ఎలెక్ట్రిసిటీ అవుసరమని తెలియచేసి ప్రమాదం జరిగిన చోటికి పరుగెత్తాడు.

40 మంది చనిపోయి వుంటారనీ, 100 మంది గాయపడి ఉంటారనీ అనధికార అంచనా. తుత్తునియలైన పెట్టెలోనును తొలగిస్తే ఇంకా కొన్నిశవాలు బయటపడొచ్చునని అనుకొంటున్నారు. ఈపోసను తొలగించడానికి రెండు మూడు రోజులు పడుతుందని నాకు తెలియవచ్చింది.

కోటంరాజువారి కథనం

ప్రమాదానికి గురిఅయిన రైలులోనే ప్రయాణంచేసిన శ్రీ కోటంరాజు రామారావుగారు మా బెజవాడ విలేఖరితో, ప్రమాదాన్నిగురించి ఈవిధంగా చెప్పారు: ఇటువంటి ఘోర, దారుణప్రమాదం 60 ఏండ్ల ఈ మధ్య ఎవ్వరూ ఎరుగరట. నుగ్గు నుగ్గు అయిపోయిన మూడవతరగతి పెట్టెలు రెండింటిలోనూ కనీసం 30 మంది చనిపోయి వుంటారు. 80 మంది గాయపడివుంటారు. ఎంతదురదృష్టం. ఆ పెట్టెలోనే వుండి బతికి బయటపడ్డవారు చెప్పినదాన్నిబట్టి వాటిల్లో 180 మంది ప్రయాణీకులు ఉన్నట్లు తెలిసింది.

ఘనభోంతరాళాలు దద్దరిల్లేధ్వనితో, బర్తుల్లోంచి ఎగిరిపడి మేమునిద్ర లేచాము. ఈధ్వని ఒంగోలు అంతటా వినిపించినట్లు తర్వాత చెప్పారు. లేచీ లేవడంతోడనే హాహాకారాలూ, ఆర్తనాదాలూ మా చెవులపడ్డాయి. దిగిచూస్తేఏముంది ఇంజను భగభగభగ మంటలతో మండిపోతుంది. డ్రయివరు ఎక్కడున్నాడు పాపం. అప్పుడు టైము 2-10 అయింది. కటిక చీకటి. టార్చిలైట్లూ, నిప్పుపుల్లలూ ఉపయోగించి చూశాము. ప్రమాదం అతిఘోరమైనదని బోధపడినది. కలకత్తా మెయిలు ఇంజన్ సరాసరిబళ్లి గుడ్సురైలు ఇంజను మీద ఎక్కింది. మెయిలు ఇంజను వెనుకనున్న సామానుపెట్టె తుత్తునియలై పోయింది. దానితర్వాతనున్న ప్రయాణీకుల పెట్టెలు నుగ్గునుగ్గు అయిపోయాయి.

నేను మరికొందరు ప్రయాణికులతో కలిసి చేయగలిగిన సహాయంచేశాను. మేము 5 గురిని ఆపోసులనుంచి బయటికి తీశాము. పోసులో ఇనపకమ్మీలు అడ్డి ఉండడం వల్ల వాటికిందనుకు పడిపోయినవారిని తప్పించడం దుస్సాధ్యమయింది. పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ బి. సోమేశ్వరరావుగారూ పోలీసులూ వచ్చి చేయగలిగిన సాయం చేశారు.

ఈ సందర్భంలో ఒక యూరోపియన్ లేడీ డాక్టరూ మరొక యూరోపియన్ పెద్దమనిషీ, ఇద్దరు ఇండియన్ మిలిటరీ వైద్యులూ చేసినసేవ ఇంతింతనడానికి వీలు లేదు.

హృదయవిదారకమైన దృశ్యాలూ, మనసు ద్రవింపచేసే ఘటనలూ యెన్నో. నుగ్గునుగ్గు అయిపోయిన ఒక పెట్టెలో తిరుపతినుంచి వస్తున్న యాత్రీకుల బృందం ఒకటున్నది. వారిలో కొందరు విజయనగరంవారు. మరికొందరు నరసి, దశమి పండుగలకని స్వగ్రామాలు పోతున్నారు.

'నేను ఎనమండుగురు బిడ్డల తండ్రిని నన్ను రక్షించండి. నా మీద ఎవ్వరికీ దయలేదా' అని పోసులో కురుకుపోయిన మెయిలు అండర్ గార్డు పాపం, దీనంగా అర్థించడం మొదలుపెట్టాడు. అతనిమీద పడివున్న పోసునూ, ఇనుప గర్డర్లనూ తొలగించి అతనిని పైకి తీయడానికి డజనుమంది పనిచేయవలసి వచ్చింది. బయటపడ్డ తర్వాత అతడు అత్యంత కృతజ్ఞతాభావంతో తనను పైకితీసిన వారిలో ఒకరిని అట్టె గాఢంగా ఆలింగనం చేసుకొన్నాడు.

తమతండ్రి చనిపోయాడని తెలిసి ఇద్దరు పిల్లలు 'మా నాన్న ఏడ్రో' అని అడిలి పోయారు. పాపం ఆ సంసారం హైదరాబాదు బళ్లు, ముగ్గురు కూనలు. వీరందరిని పోషించేవాడు కాస్తా పోయాడు. ఒక దిట్టమైన ఆజానుబాహువు అట్టె చచ్చిపడిఉన్నాడు. అతని మూకుమెంబడే రక్తం కారింది, అంతే. అంటే గుండెకు బలమైనదెబ్బతగిలి అతడు చనిపోయాడన్నమాట. 'నీ బిడ్డకురు మూతుళ్లనూ విడిచి నువ్వెక్కడికి పోయావురో, అని ఒక ముసలమ్మ గొల్లుమందిపాపం. ఒక బెంగాలీ పెద్దమనిషి ఉద్రేకపరవశుడై, మహాపర్వతమైన ఆరోజున దుర్గాదేవి తన భక్తికి మెచ్చి తనను రక్షించిందని దుర్గాసంస్మరణా స్తుతి ప్రారంభించాడు. మరొక పెద్దమనిషి చిత్రమైన ఉదంతం చెప్పాడు. ఈతడు దక్షిణాదివాడు. ఇతడు మద్రాసులో మొదట ఈ పడిపోయిన పెట్టెలోనే ఎక్కాడట. కాని తండ్రిని సాగనంపడానికి వచ్చిన అతని కొడుకులు ఇంటర్ క్లాసులోకి మార్చుకోమని పట్టుపట్టారట. అతడెంత చెప్పినా వినలేదట. ఆఖరుకు అతడు ఇంటర్ క్లాసులోకి మార్చుకొన్నాడట. కొడుకులు తమ తండ్రిని రక్షించుకొన్నారు.

ప్రమాద హేతువుకుగురించి పలువురు పలువిధాల అనుకొంటూన్నారు. గుడ్సు రైలు ఇంజన్ డ్రయివరు సరైనకారణం ఏమన్నా చెప్పగలడేమో అనిపిస్తుంది.

ప్రమాదం సంగతి తెలియగానే మదరాసునుంచి ఒంగోలువెళ్లిన ఎం. ఎస్. ఎం. రైల్వే జనరల్ మేనేజరు, ప్రధాన వైద్యోద్యోగి, డి. ఐ. జి. డి. ఎస్. పి. మొదలైన ఉద్యోగులు, గాయపడ్డవారిని ఉంచిన రెండు ఆస్పత్రులకూ వెళ్లి ప్రతి ఒకరినీ పరామర్శించారు. జనరలు మేనేజరు సంగతి సందర్భాలు విచారించి, గాయపడ్డ ప్రతివారికీ అవసరమైన వైద్యంచేయాలనీ కావలసిన సహాయం చేయాలనీ, ఆ యా ఉద్యోగులకు ఉత్తరవుచేశాడు. తాత్కాలికప్రభుత్వ రైల్వేశాఖా సభ్యుడు అసఫాలీ పంపిన సానుభూతి సంతాపసందేశాన్నీ ప్రతిఒక్కరికీ చదివి వినిపించాడు.

రోగులకు వలసిన ఆహారాదికాల ఏర్పాట్లన్నీ చేసి వారు గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసు వచ్చారు.

రైల్వే ప్రధాన వైద్యోద్యోగి ఏరన్ ఒంగోలులో అమెరికన్ ఆస్పత్రివారూ, సబుకలెక్టరూ, కాంగ్రెస్ వలంటీరూ మొదలైనవారు చేసిన సహాయాన్ని ప్రశంసించారుగాయాలు బాగాతగిలినవారికి ఎక్సరేఫోటోలు తీసితగినచికిత్స చేస్తున్నారట.

ఒంగోలు సబ్ మేజిస్ట్రేటూ, పోలీసు అధికారులూ ప్రమాదహేతువు విషయమై విచారణ జరిపారు.

చనిపోయి పలానాఅని తెలియనివారి ఫోటోలు స్టేషన్లో ఉంచారు. ఒంగోలు హోటళ్లవారు గాయాలు పడ్డవారికి ఒంగోలులో చిక్కుపడిపోయినవారి బంధువులకూ ఉచితంగాఫలహారాలుసరఫరాచేశారు.

ప్రమాదంవార్త దేశమంతటా తెలిసిన క్షణంనుంచీ చెన్నపట్నం అనేక టెలిగ్రాములూ, ట్రంకు టెలిఫోను పిలుపులూ వస్తున్నాయి. చెన్నపట్నంనుంచి తమ బంధుమిత్రులెవరైనా ఆరోజు మెయిల్‌లో బయల్దేరారేమో, వారిగతి ఏమయిందో అనే ఆదుర్దాతో అనేకులు పట్నంలో తాము ఎరిగినవాండ్రకు టెలిగ్రాము లిస్తున్నారు. టెలిఫోన్ ద్వారా మాట్లాడుతున్నారు.

డార్డినెల్సు తగాదా
టర్కీకి బ్రిటిష్ లేఖ
రష్యను కోరికలు బ్రిటన్ హర్షించదు

లండను, అక్టోబరు 6:

టర్కీలోని బ్రిటిషురాయబారి యగు సర్ డేవిడ్ కెల్లీగారునన్న టర్కీ ప్రభుత్వానికి ఒకలేఖ అందజేసిరని, లండనులో విదేశాంగ కార్యాలయాధికారి రాయిటరు ప్రతినిధితో చెప్పెను. బ్రిటిషు ప్రభుత్వము అందచేసిన యీ సందేశములో యీక్రింది అంశములు కలవని విషయజ్ఞులైన వారిద్వారా తెలియనున్నవి.

(1) డార్డినెల్సు జలసంధి రక్షణాధికారము నల్లసముద్రతీర రాజ్యాలవారికే సంబంధించినదై యున్నదనియు, టర్కీతో కలిసి రష్యా యీ డార్డినెల్సు రక్షణకు బాధ్యత వహింపవలెననియు రష్యాచేసిన సూచనను బ్రిటిష్ప్రభుత్వం ఆమోదించుట లేదు.

(2) ప్రస్తుతము డార్డినెల్సు రక్షణ కృషివహారము మాంట్రూ ఒడంబడిక ననుసరించవలెను. ఈ ఒడంబడిక సవరణ అంతర్జాతీయసభ ద్వారా జరుపవలెను.

(3) అట్టి అంతర్జాతీయసభను జరుపుటకు పూర్వము ఆ కృషివహారానికి సంబంధించిన వివిధరాజ్యాలలో ఏ రెండు రాజ్యాలవారైనను ఘనుమ్మందుగా కలిసి పరస్పర చర్చచేయవలెను. కాని, స్థిర పరిష్కారమునకు కావలసిన సంప్రతింపులన్నియు అంతర్జాతీయ సమాలోచనసభలోనే జరుగవలెను.

గ్రామ పునర్నిర్మాణము
దండుడు బియ్యము
రైసుమిల్లులకు లైసెన్సులు యివ్వరు

మద్రాసు అక్టోబరు 5: మద్రాసు ప్రభుత్వమువారు గృహపరిశ్రమలను ప్రోత్సహించ దలచుకొన్నందువల్ల రాష్ట్రీయ గ్రామ పునర్నిర్మాణ పథకము అమలు పరచడానికి కేటాయించిన ఫిర్కాలలో అన్ని రేషన్ షాపులలో నూ దండుడుబియ్యాన్నీ, వడ్లనూ స్టాకుచేయవలసిందిగా ఉత్తరువులు చేసినారు. ఈఫిర్కాలలో ఇంకా కొత్తగా రైసుమిల్లులు పెట్టడానికి లైసెన్సులు యివ్వనన్నీ తెలుస్తూఉంది. గాంధీమహాత్ముడు నిర్మాణకార్యక్రమానికి నిర్ణయించిన పదిహేను అంశాలలో ఈ విషయమున్నూ ఉంది. ఇందుకు అనుగుణముగా మద్రాసు ప్రభుత్వమువారు దీనిని అమలు పరచదలచుకొన్నారు.

అట్లీ-ట్రూమన్ అంతరంగిక సమాలోచన
పాలస్తీనా సమస్యపై భిన్నాభిప్రాయాలు

వాషింగుటను, అక్టోబర్ 5: బ్రిటిష్ ప్రధానియగు అట్లీయున్నూ, అమెరికా ప్రెసిడెంటయిన ట్రూమనున్నూ పాలస్తీనా వ్యవహారము విషయములో చాలా అంతరంగికమైన లేఖలను ఒకరికొకరు వ్రాసికొన్నారని నేడు అమెరికా ప్రభుత్వాధికారులు తెలియజేసిరి. కాని ఆ లేఖలలోని విషయములను వెల్లడింప జాలమన్నారు.

పాలస్తీనాలో స్థిర కాపురస్థులుగా నుండు నిమిత్తమై యూదులను వీలినిగా పాలస్తీనా దేశములోనికి వలస పోనీయవలెనని అమెరికా ప్రెసిడెంటయిన ట్రూమనుగారు తమ అభిప్రాయము సూచించిరి. ఈ అభిప్రాయ ప్రకటన అరబ్బులకు చాలా కంటకముగా నున్నదని అమెరికాలోని అరబ్బు ప్రతినిధి కార్యాలయములోని వారు అన్నారు.

లండనులో సరూపేశమైన పాలస్తీనా సభకు విచ్చేసిన ఇరాకు ప్రతినిధి వర్గమునకు నాయకత్వము వహించినట్టియు ఇరాకు విదేశాంగ మంత్రియునగు డాక్టరు ఫాడెక్ జమాలీగారు యిలా అన్నారట.

పాలస్తీనాలో కాపుర ముండుటకై యూదులను పోనిచ్చుటకు బ్రిటిష్‌వారు తిరిగి పూనుకొని విరివిగా అనుమతినొసంగవలసినదని ట్రూమనుగారి నుకాని, ట్రూమనుగారి మాటలను ఎక్కువగా పాటించవలసిన పనిలేదు. వారుచెప్పిన మాటలలో న్యాయంగాని, ధర్మంగాని ఏమిన్నీ లేదు. పాలస్తీనాలోనికి యూదులను విరివిగా వలసరానిచ్చుటకు అనుమతించవలసినవారు అరబ్బులు. అరబ్బుల యిష్టం లేకుండా అమెరికా అధికార ఘూర్వకూణం చేయవీలులేదు.

కలకత్తాలో ఇద్దరిచావు

కలకత్తా, అక్టోబరు 5: ఈరోజున ఇద్దరు చనిపోయినట్లుగా ఆస్పత్రీల పత్రమానమువల్ల తెలుస్తూవుంది.

"మీ విధులను గూర్చి ఆలోచించండి"
హరిజనులకు మహాత్ముని సలహా

అహమ్మదాబాదు, అక్టోబరు 6: 'నేను హరిజనుల కొంగున ఒకే సలహా యేమనగా వారు తమ విధులనుగూర్చి ఆలోచింపవలెను. వారిట్లు చేసినయెడల రాత్రి తరువాత దినమెట్లు వచ్చునో అట్లులేవారికి హక్కులుగూడ వచ్చును' అని నేటి హరిజన పత్రికలో 'హరిజనుల హక్కులు'అను శీర్షికను గాంధి మహాత్ముడు వ్రాయుచున్నాడు.

"హరిజన మిత్రులనుండి నా కనేక లేఖలు వచ్చినవి. కొందరు నన్ను చూడవచ్చిరి గూడను. ఇప్పుడు అధికారము భారతీయుల హస్తగతమైనదిగనుక ఒక్క హరిజన మంత్రి చాలడని వారు తలచుచున్నారు. జనాభాదామాషాను తమకు ముగ్గురు మంత్రులుండవలెనని వారు చెప్పుచున్నారు. ఇదిగాక, ప్రతి ప్రభుత్వ శాఖలోను జనాభాదామాషాను తమకు ప్రాతినిధ్యము ఉండవలెనని వారు కోరుచున్నారు. తమలో సమర్థులగువారు తగినంత మంది లేరని తలచుట పొరబాటు నివారసుచున్నారు. సామర్థ్యమునకు సంబంధించిన నిబంధన హరిజనేతరులకు వర్తింపజేయబడుటలేదని వారనుచున్నారు. బంగువులయెడల పక్షపాతమునకు వారెన్నోని ఉదాహరణల నివ్వగలరు.

వారు చెప్పినదంతయు సరియని నేను అంగీకరింప సిద్ధముగాలేను. నా మన స్సు వేరువిధమున పనిచేయును. మానవుడు తన విధిని నిర్వర్తింపవలసిన వాడు మాత్రమే. విధులను సరిగా నిర్వర్తించినయెడల అతనికి హక్కులు సంక్రమించును. ఇట్లు సంక్రమించిన హక్కులు మాత్రమే తగినవి, స్థిరమైనవిగా నుండును. సామర్థ్యముకల ప్రతి హరిజనేతరుడు తన హక్కులను చెలాయింపగలిగిన యెడల సంఘము విచ్ఛిన్నమై పోవును. తనధర్మమును నిర్వర్తించు అవకాశము ప్రతివానికి కలదు. సేవచేయుటకు గల అవకాశము అపారము. బహుకొద్దిమంది మాత్రమే యజమానులు కాగలరు. యజమానులు కాబ్రయత్నించువారు అపజయము గాంచెదరు. ప్రజలు నేను సూచించిన విధమున చేయరని నే నెరుంగుదును. ఇందువల్ల నే అధికారమునకై కీచులాట జరుగుచున్నది. అనేకులకు ఆశాభంగము కలుగుచున్నది. ఇట్టి అభిప్రాయములు కలవాడనగుటచేత, గత 50 సంవత్సరములనుండి ఈ అభిప్రాయముల ననుసరించి వ్యవహరింప నేను ప్రయత్నించి యుంటిని. అధికారమునకై పెనగులాడు అనర్హకార్యములో నాకెట్టిశ్రద్ధయులేదు. హరిజనులకు నేనొసంగు ఒకేసలహా యేమనగా, వారు తమ విధులనుగూర్చి ఆలోచింపవలెను. వారిట్లు చేసినయెడల రాత్రి తరువాత పగలెట్లు వచ్చునో అట్టులే హక్కులుగూడ వచ్చును.

ఆ. ప్రె.

ఖద్దరులో నమ్మకం

1 వ పేజీ తరువాయి

లని, గట్టినమ్మకం గూడుకట్టుకొని ఉంది. ఇది, కాంగ్రెస్ తీర్మానాలలో ఖద్దరు నూహించిన విధానము కాదు. ఎ. ఐ. ఎస్. ఎ. అభివృద్ధిపొందిన విధానమంతకన్నా కాదు. ఖద్దరుకు భవిష్యత్తు లేదనీ ఉండకూడదనీ, జాతీయ ప్రభుత్వాలు తలపోస్తే, ఎ. ఐ. యస్. ఎ. పద్ధతులలో ఒక్క రూపాయికూడా వాళ్లు ఖర్చుపెట్టేందుకు వీలులేదు. అల్లాకాకుండా, ఎ. ఐ. యస్. ఎ. తో పూర్తిగా ఏకీభవించే నమ్మకం ఉన్నవారయితో, కొంత తాత్కాలిక నష్టానికోర్చయినా వాళ్లు కోటాను వదులుకోవాలి. ఈ నష్టం, ముందుముందు జనసమూహానికి లాభకరంగా తయారవుతుందని విశదంగా రూపించబడుతుంది.

"కాంగ్రెస్ కార్యనిర్వాహకవర్గంవారు, కాంగ్రెస్ రాష్ట్రాలన్నిటిలోనూ అనుసరించవలసినపద్ధతి నొకేదాన్ని ఎందుకు ఏర్పాటుచేయరాదూ", అని ఇంకొప్రశ్న బయలుదేరింది. అల్లా చేయటానికి కమిటీ అభ్యంతరపెట్టేదేదీలేదు. కాని కాంగ్రెసుపద్ధతులు అనేకమార్లు సిద్ధాంతీకరించబడ్డాయని వారనవచ్చు. ప్రతిరాష్ట్రము తన నమ్మకాలనూ కాంగ్రెస్ త్రాసులో తూచుకోవలసిఉంది. కార్యనిర్వాహక వర్గము, వివరజ్ఞానాలన్నిటిలోకి చొచ్చుకు పోవడం కుదరకపోవచ్చు.

"అయితే కేంద్ర ప్రభుత్వమే, ఒక సామాన్య పద్ధతి ఎందుకు నియమించరాదు? దీనికి జవాబు స్పష్టమే. కేంద్ర ప్రభుత్వము, యావద్భారతి దేశానికీ, సర్వ పక్షాలకూ కూడా ప్రతినిధి. అందుచేత ఆ మూలాగ్రంగా కాంగ్రెసు పద్ధతి నే ప్రవేశపెట్టేందుకు దానికవకాశము లేదు. అందులో రాష్ట్రాల అధికారంలో ఉన్న విషయంలో అల్లా చేసేందుకు అసలు వీలు లేదు. రాష్ట్రాల అధికారాలలో అనవసర జోక్యం కలిగించుకోవటం అప్రతుతుంది.

సమగ్రంగా ఆలోచించిచూస్తే, ఖాదీ, మద్యనిషేధం, మొదలయిన రాష్ట్ర సంబంధిక విషయాలన్నీ, రాష్ట్రాలు తమ తమ పద్ధతులు ఏర్పరచుకొని నడుచుకోవలసిఉంటుంది, పికెటింగ్ కమిటీ దోవ చూపాలని ఆధారపడిఉంటే, వాళ్లు విఫలులై ఊరుకోవలసి వస్తుంది. ప్రస్తుత ఇద్దామన్న అవకతవక ఆలోచన కేంద్రప్రభుత్వాన్యాకాకపోతే ఉన్నా ఇచ్చే హక్కు లేదు.

"నేటి సాహిత్యంలో గొప్ప రచన కనిపించదు"
దాని హేతువు విచారించాలని శ్రీ మొక్కపాటి హెచ్చరిక

చెన్నపురి, అక్టోబరు 6: "ఆధునిక సాహిత్యంలో విశేషంగంతర్వాత మంచి సాహిత్యం ఉదాత్తభావం ఉన్న రచన రాలేదు. పరాయిదేశంవారికి ఎత్తిచూపించేది కనిపించదు. అది లేకకాదు, ఎందుకు రాలేదు అనే మీరంతా విచారించాలని కోరుకున్నాను" అని శ్రీ మొక్కపాటి నరసింహశాస్త్రిగారు తిరువళిక్కేణిఆంధ్రయువజనమండలి అధ్వర్యాన జరిగిన కవి సమ్మేళనంలో నూట్లాడుతూ చెప్పారు.

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు అధ్యక్షత వహించారు.

శ్రీ భాగవతుల లక్ష్మీనారాయణగారు కవికుమారులందరికీ స్వాగతమిస్తూ మద్రాసులో తెనుగుభాషకు, తెనుగువారికి వచ్చిన ఇక్కట్టులనుగూర్చి వివరిస్తూ, మద్రాసులో ప్రతి దివిజనులోనూ ఒక ఆంధ్రయువజనమండలి స్థాపించకలపెట్టామనీ, ఈ సందర్భములో సాహిత్యపరుల సహాయాన్ని అర్థిస్తున్నామనీ చెప్పారు.

శ్రీ జేవుపల్లి కృష్ణశాస్త్రిగారు సభకు వచ్చిన కవులందరినీ హృద్యమైన వాక్కులతో, సభవారికి పరిచయంచేశారు. మండలివారు కవులను, విమర్శకులను, యథోచితంగా సత్కరించారు.

శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారు మాట్లాడుతూ మద్రాసునుగూర్చి అరవలదా, ఆంధ్రులదా అనే పెద్ద తేనువున్నదనీ, ఇది ఆంధ్రులదని అన్నివిధుల బుజువుచెయ్యవలసిఉన్నదనీఉన్న ఊళ్ళో ఆంధ్రులు పరాయివారైన రుష్టితి ఏర్పడినదన్నారు.

శ్రీ విశ్వనాథ కవిరాజుగారు సహజ వాక్చమత్కృతితో ఛందస్సుగూర్చి మాట్లాడుతూ ఇదివచన యుగమని కొందరు అంటారనీ ఇది కవిత్వ నాశనయుగమనీ వాస్తవానికి పద్యకవిత్వోకంటె గద్యరచన కష్టమన్నారు. తిక్కనవ్రాసిన కందపద్యం ఖూనంటుంది; కాని వాల్మీకి వ్రాసిన అనుష్టుప్ శ్లోకం ఎత్తుకుపోలేదనీ మత్తేభ శార్దూల సీస గీత వృత్తాదులను తోడుకొత్త వృత్తాలను తెనుగు ఛందస్సులోకి తేవలసిన అవసరం ఉన్నదనీ రచయితకు సంగీత సాహిత్యాల్లో ప్రావీణ్యత ఉండాలనీ అన్నారు.

శ్రీ మునిమాణిక్యం నరసింహారావుగారు హాస్యరసాన్ని గూర్చి మాట్లాడుతూ విట్ అన్నదానికి చమత్కారమనీ, 'హ్యూమర్' అన్న పదానికి స్వారస్యం అనీ వాడటానికి పెద్దలు నిర్ణయించారన్నారు. చమత్కారశమత్కారమూ, అర్థచమత్కారమూ అనీ, మన పూర్వులు అర్థచమత్కారాన్ని అంతగా చూపలేదనీ తమ అభిప్రాయమన్నారు. రిపార్టిని, ఘోక్తి నర్మోక్తి వక్రోక్తి అని అంటారనీ, ఘోక్తి తప్పక్కని మెరసినట్లుండాలని చెబుతూ కొంతం కథలనుంచి తాత్కాణలను పేర్కొన్నారు.

శ్రీజలసూత్రం రుక్మిణీనాథశాస్త్రిగారు ప్యారడీలి పరమార్థాన్ని గూర్చి చెబుతూ ప్రతి వాణ్ణి గూర్చి ప్యారడీ వ్రాయడం కష్టమన్నారు. ఇతర రచనతో మమైకంచెంది, అందులోని వింతదనాన్ని, కొత్తదనాన్నిచూపి విమర్శ రచనచెయ్యడమే అందలిశేషమనీ తాము రచించిన కొన్ని ప్యారడీలు

వార్ధక్యమునగూడ యువకుడవుకమ్ము

చర్మాన్నంటుకొనియున్న నీ రోగిష్ఠి యాకారమును చూచి ప్రజలను అపహాసింపనీయకు

యౌవనమునకు ఖరీదు
ఖరీదుకు యౌవనము

నీకు-తీవ్రశక్తి అల్పప్రమాణములో ఉన్నా, నీవు-బలహీనుడవైనా, కృశించినా, అలసట నందినా, ఒకవారము రోజులపాటు 'రెజువిన్' వాడిచూడుము జీర్ణమైన మీ శరీరానికి అవసరములైన ద్రవ్యముల నన్నిటిని 'రెజువిన్' సమకూర్చగలదు. నరాలకూ రక్తానికీ, సహజమూ, శాస్త్రీయమూ అయిన నిటమిన్ ఆహారాన్ని అందించగలదు.

'రెజువిన్' ప్రతి ముఖ్యాంగమునకు ప్రసరించి నిర్జీవములైయున్న ఆయాగ్రంథులను బలపరచును. అకాల వార్ధక్య లక్షణమైన దేహ నిస్సారతను నిరోధించి, ప్రతి రక్త కణాన్నీ నూత్నజీవశక్తితో నింపును.

'రెజువిన్' చికిత్స 2 విధములు. లోనికి, పెలుపలికి, వాడవలెను. దీనిలో సెట్టి రసాయన ద్రవ్యములు లేవు. ఇది కేవలము మూలికలతో తయారు కావబడినది.

'రెజువిన్' వైద్యులందరూ పేర్కొనుటవలన వేలమంది యుపయోగించుచున్నారు. ఏమందు పనిచేయకపోయినా, 'రెజువిన్' మాత్రము అద్భుతముగా పనిచేయును. ఎక్కడన్నా ఒక యింట్లో దీనిని వాడితే చాలు, ఆవూరు వూరంతా దీనిని వాడుతారు.

- వెల రూ 5/- ప్యాకింగు, పోస్టేజి ప్రత్యేకము.

AKSIRI DAWAKHANA, KLAN MAHAL,
(A. P.) POST BOX No. 41, DELHI.

హిందుస్థాన్ ఐడియల్
ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.,
మచిలీపట్టణము.

ఆదర్శపద్ధతులతో స్థాపింపబడిన ఆంధ్ర సంస్థ!

అన్నివ్యవహారములూ తెలుగున జరపవచ్చును.

ఆంధ్రదేశములోని అన్నినగరములలోను బ్యాంకింగు అకౌంటులు గలవు.

ఏజెంట్లకు ప్రత్యేక సౌకర్యములు.

వివరములకు ప్రధాన కార్యాలయమునకు వ్రాయవచ్చును.

భట్లపెనుమర్తి రామకృష్ణారావు,
జనరలు మేనేజరు.

మంచి క్షౌరము
గిలెట్ మీద ఆధారపడియున్నది.



ఎందువల్ల ననగా గిలెట్ వారి బ్లేడులను దిగువలక్షణములతో తయారుచేయుదురు.

- గట్టిదనము: అదనపు గట్టిదనమువల్ల అంచులు రెక్కుపడుసుగా వుండి. శీఘ్రముగా, సుభ్రముగా క్షౌరముచేయును.
- ఎక్కువపదును: బ్లేడులోని అధికమైన పదునువల్ల, అది మెత్తగా, ఉల్లాసప్రదముగా క్షౌరముచేసి ఆ పిమ్మట సౌఖ్యదాయకముగా నుండును.
- ఎక్కువబలము: బ్లేడులోని బలిమత యనగా అల్పవ్యయ క్షౌరమూ ఒకబ్లేడువలన బహుపర్యాయములు క్షౌరసౌకర్యమునని అర్థము.

నేడే ఒక ప్యాకెట్ బ్లూగిలెట్ బ్లేడులను కొనుము.

ప్రధాని పర్యటన

గురవారెడ్డిపాలెం

ఎర్రగుంటపాలెంలో ఖాదీస్కీమును ప్రారంభించిరెండవతేదీసాయంత్రం 6గంటలకువానకురిసినందునరెండుమైళ్లుబురదలో నడిచి ప్రధాని గురవారెడ్డిపాలెం చేరారు. వారికై మేళతాళములతోనూ, పల్లకీలతోనూ బండ్లతోనూ ఎదురుకోలు ఇచ్చి ఆదరించిన గ్రామస్థులను అభినందించారు. కాని పలకీక్కక నిరాకరించారు. పెద్ద పెద్ద పందిళ్లువేసి చుట్టుప్రక్కల నుంచి వచ్చిన గ్రామస్థులందరికీ వీలుగాఉండేట్లు ఏర్పాటు జరిగినయి. గురవారెడ్డిపాలెం గ్రామస్థులు ప్రకాశంగారి ఖద్దరు ప్రణాళికను అభినందించి ఆంధ్రరాష్ట్రాన్నిగూర్చి ఇల్లా విన్నవించారు: "ఆంధ్రరాష్ట్ర సమస్యను పరిష్కరించి, ప్రత్యేక స్వపరిపాలనా రాష్ట్రమును జీర్ణించిన ఆంధ్రసామ్రాజ్య స్థానములో నెలకొల్పుటకు తమ సహజ గాంభీర్య శౌర్యోత్సాహముల పూర్ణముగా వినియోగించెదరని ఆశించుచున్నాము" ప్రకాశం పంతులుగారు $1\frac{1}{2}$ గంటలపైగా ఖద్దరు ప్రణాళికను, గ్రామస్వరాజ్యాన్నిగూర్చి ఉపన్యసించారు.

వల్లూరు

3 తేదీ పంతులుగారు తాము పుట్టి పెరిగిన స్థలమైన వల్లూరులో గ్రంథాలయానికి శంఖుస్థాపన చేశారు. ప్రతివారూ నూలు వడికి, ఆవూరునుగూడా గురవారెడ్డిపాలెం ఎర్రకొండపాలెముల లాగా వృద్ధిలోకి తెచ్చుకోవాలని కోరారు.

ఒంగోలు

ఒంగోలు చేరి వర్తకసంఘసభలోనూ సినిమాహాలులో జరిగిన బహిరంగసభలోను ప్రధాని ప్రకాశంగారు ప్రసంగించి గ్రామాభ్యుదయ ప్రణాళిక ప్రారంభోత్సవం చేశారు. శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రిగారు ప్రధాని మేధస్సును, ఉత్సాహశక్తులను ప్రసంసించారు. పంతులుగారు 3 తేదీ ఎక్స్‌ప్రెస్‌లో 3 తరగతిలో ప్రయాణించి రాత్రి మద్రాసుచేరారు.

కాంగ్రెసు సేవాసంఘం శిక్షణ శిబిరం

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం యాజమాన్యమున కాంగ్రెసుసేవా సంఘం జిల్లా వుద్యోగుల, ప్రాంతీయోద్యోగుల శిక్షణశిబిరం అక్టోబరు 7 తేదీ నుండి ఒక వారంరోజులపాటు బెజవాడలో ఆంధ్ర రత్నభవనంలో నిర్వహింపబడును.

శ్రీ సాయిబాబా

ఎస్. బి. కేశవయ్యగారు

"అనిత్యత్వమునుండి నిత్యత్వమునకును అజ్ఞానాంధకారమునుండి జ్ఞానజ్యోతికిని మృత్యువశమునుండి అమరత్వమునకును నడగొనిపొమ్ము."

ఇరవై ఎనిమిది సంవత్సరములకు పూర్వము విజయదశమిరోజున షిర్డీనిలయుడైన శ్రీ సాయిబాబా మహాసమాధి జెందెను. 1918 వ సంవత్సరము అక్టోబరు 15 వ తారీఖున ఈ మహామహుడు తన మానవ దేహమును త్యజించెను. మృత్యువు అనగా జడప్రకృతినుండి తప్పించుకొనుటయే. గొప్పసిద్ధులకు మృత్యువు అనునది భౌతిక శృంఖలములనుండివిడివడి ఆధ్యాత్మిక ప్రపంచమున నిశ్శంకతో ఎక్కువపరిభ్రమ చేయుటయే. శ్రీ సాయిబాబా జీవించియుండగా ఒకప్పుడిట్లు చెప్పియుండెను. "నా మహాసమాధి అనంతరము మీరు ఎచ్చట ఏ క్షణమున నన్ను తలంచెదరో నేను అచ్చట ఆ క్షణమున మీ తోడనే యుందును." మహాసిద్ధుల సాంవత్సరికోత్సవములన్నియు మనకు జ్ఞాపకచిహ్నములై యున్నవి. శ్రీ సాయిబాబావంటి మహాసిద్ధులు ఈ పురాతన దేశమునందు జన్మించుట చేతనే దీనికి "పుణ్యభూమి" యని పేరు వచ్చెను. వారి జీవితములు "మన మెల్లప్పుడును మన జీవితములను కూడ వారివలె సర్వోత్కృష్టములుగ జేసికొనగలుగుదుము." అను విషయమును నిరంతరము జ్ఞాపకము చేయుచుండును. ఒకవ్యక్తి ఏస్థితిని పొందియుండునో మరియొక వ్యక్తికూడ కృషిచేసినచో అట్టి స్థితిని పొందగలడు.

సిద్ధులు మూడు విధములుగనున్నారు. కొందరు చిరకాలము కష్టించి ఆత్మశక్తుణ మువలన సిద్ధులగుచున్నారు. మరి కొందరు ఆ ఉచ్చస్థితిని సర్వేశ్వరుని గ్రహమున పొందుచున్నారు. వీరు కృపాసిద్ధులు. తదితరులు పుట్టుకతోడనే సిద్ధులగుచున్నారు. వీరు నిత్యసిద్ధులు. శ్రీ సాయిబాబా నిత్యసిద్ధుడు. ఈయన జీవితములో గొప్ప మతబోధలు మూర్తీభవించినవి. ఈ బోధలన్నియు ఈయన జీవితమున కార్యరూపముగా ఘనీభవించినవి. వీరి అప్రతిమానమైన పరిశుద్ధత, కనికరముతోగూడిన ప్రేమ, భూతదయ, దృఢనిశ్చయము, తీవ్రమైన శక్తి తన భక్తులనందరను స్వాధీనము చేసుకొనగలిగెను. ఇట్టి సుగుణసంపత్తి, పుష్పములయందలి అమృతము తేనెటీగల నాకర్షించునట్లు భక్తులను దేశదేశాంతరములనుండి ఆకర్షించగలిగెను.

శ్రీ బాబా గొప్ప యోగపురుషుడు. ఈయన యెల్లప్పుడును ధ్యాననిష్ఠుడైయుండును. ఈయన జీవితము కర్మ, భక్తి, జ్ఞాన యోగముల సమిష్టియే. శ్రీ బాబా సామాన్యదృష్టికి అజ్ఞానునివలె దోచినను, వేదములయందుగాని, ఖురానునందుగాని, వీరికి అఖండపాండిత్యముగలదు. వీరు తన భక్తులకు యీ మతసిద్ధాంతములను గొప్ప విశేషములతో బోధించుచుండెడివారు. వారి భక్తులు చాలమంది, వీరు "ధాత"నిచే యుచూ అంతరశయవములను అసాధారణముగా పరిశుద్ధి చేయుటను స్వయముగా చూచియున్నారు. కొందరు వీరిఖండయోగాభ్యాసమును చూచియున్నారు వీరి వివిధ శరీరభాగమును మశీదునందు వేర్వేరు స్థలములయందుండుటను గూడా కొంతమంది గమనించియున్నారు. ఒకభక్తుడు శ్రీ సాయిబాబా ఘోరహత్య గావింపబడెనని ఆ స్థలమునుండి శీఘ్రముగా వెడలెను. గాని వెంటనే పరిశుద్ధమైన పురుషుడుగా బాబా కనుబడుటకు మిక్కిలి ఆశ్చర్యపడెను. (ఇది సాయి సచ్చరిత్రలో నిది) శ్రీ బాబా మొదట వైద్యశుశ్రూషనిచ్చినను, తర్వాత దానినదలి రోగులను "ఉధి"తో నయము చేయుచుండెను. "ఉధి" అనగా మశీదునందలి నిత్యాగ్నిహోత్రమునుండి వెడలు పవిత్రభస్మము ఈ విధముగా శ్రీ బాబా అసంఖ్యాకులగు పీడవారి కష్టముల దీర్చియుండెను. కాని ఒక్కొక్క సమయమున తన్నాశ్రయించు వారి బాధలను తానే గ్రహించి చాలా రోజులు వానితో బాధపడుచుండెడివారు.

శ్రీ బాబా సర్వమతోద్ధరణ వాది. ముఖ్యముగా హిందూ మహమ్మదీయ సమన్వయకర్త (ఇదియే ఈకాలమునకు అవసరము) వీరు మసీదులయందును, దేవాలయములయందును, ఎడతెడ యుండెడివారు. వీరు తమ సమక్షమునందు భగవద్గీతను గాని, రామాయణమునుగాని, ఖురానునుగాని మిక్కిలి భక్తిగౌరవముల ప్రోత్సహించెడివారు. వీరి భక్తులలో అన్ని మతములనుండి వచ్చినవారు గలరు. ప్రపంచమందు నేడు పరస్పర మతద్వేషములున్నా షిర్డీనిద్ద హిందువులు, మహమ్మదీయులు ఒకరిపక్క నొకరు శ్రీ సాయిబాబాను అవతార పురుషునిగా పూజించుచున్నారు. శ్రీ బాబా విశ్వమానవ సోదరత్వమునకు సర్వసూత్రదయనేను, ఉదాహరణ పురుషుడై యొప్పెను.

ఈసందర్భమున ఆమహాపురుషుని బోధలను జ్ఞాపకము తెచ్చుకొని, ఆచర్యములను శౌర్యపరాక్రమమున పెట్టుటకు యత్నించుట లాభకారియై యున్నది. శ్రీ బాబా యెల్లప్పుడును "సిద్ధులయొక్క జీవితము, వారి నాశ్రయించినవారికి ఇహపర నాథకముల నొసగుచున్నదియె" యని కంఠోక్తిగా నుడివియున్నారు. నేనును శ్రీ బాబా మన ప్రార్థనలనువిని భౌతిక శరీరమును విడిచినను, మన మధ్యనున్నప్పటివలెనే హృదయపూర్వకముగా మన కోరికలను సిద్ధింప జేయుచున్నారు.

దయాధర్మ సత్య శౌచాది నియమములను, అసూయ, అలసత్వాది దుర్గుణ విసర్జనయు త్రృప్తికలిగి భగవద్భక్తి నొనర్చుకొనుటయు బాబాగారి బోధలలో ముఖ్యాంశములు.

ఈ పవిత్ర దినమున శ్రీ సాయి భక్తులకు ప్రకాశాహుళ్యమునకు, నేజేయు విన్నపమునగా, మతద్వేషములను విడనాడి, అందరిని సమానముగా జూచుకొనుచూ, ద్వేష, వంచనా సత్యములనువదలి, ప్రేమ సత్య విశ్వాసములతో మతసమ్మేళనముకై, శ్రీ సాయిబాబా, శరీరధారియై యుండగా ప్రయత్నించినట్లు హృదయ పూర్వకముగా ప్రయత్నింపుడని మిమ్ములను పలుమారు వేడుచున్నాను.

కోర్టులో పత్నీప్రదానం

ఏలూరు కోర్టులో శుభాంత దృశ్యం

ఏలూరు, అక్టోబరు 3: ఒండొరులగాఢముగా ప్రేమించి, ఎదురోకినిన ఆటంకముల నధిగమించి, పరదేశమేగి పెండ్లియాడి, చివరకు మరల, పెద్దల దౌర్జన్యమువలన బలాత్కారముగ వేరు జేయబడిన ప్రేమికులిద్దరి పునస్సమాగమము సందర్శించు ఆపేక్షతో నిన్న జిల్లా కోర్టు హాలు అంతా ప్రేక్షకులతోనూ, న్యాయవాదులతోనూ నిండిపోయింది.

నరసాపురం తాలూకా జిన్నూరు వాస్తవ్యుడు కు. నాగభూషణం(వయస్సు 23) జిల్లా జడ్జీగారి వద్ద పిటీషను దాఖలు చేస్తూ ఈ క్రింది సంగతులు తెలిపాడు.

"పుష్పలలిత (వయస్సు 17 సంవత్సరములు) (రాజమండ్రిలో స్కూలు ఫైనలు చదువుతోంది) వరసకు నాకు మేనకోడలు 2, 3 సంవత్సరాలనుండీ నన్ను గాఢంగా ప్రేమిస్తోంది. నేనూ ఆమెను ప్రేమిస్తున్నాను. ఆమెకు యుక్తవయస్సు వచ్చింది. రాజమండ్రి హైస్కూలులో స్కూలు ఫైనలు చదువుతూ, హాస్టల్లో ఉంటూండేది. అక్కడనుండి తరచుగా నాకు ప్రేమ లేఖలు వ్రాస్తూండేది. నేను ఆయను వివాహ మాడకపోతే, తన ప్రాణము నిష్ఫలమనీ, తనువును గోదావరి తల్లి కర్పించి వేస్తానుగాని ఏ పరిస్థితిలోనూ మరొకర్ని వివాహ మాడననీ ఆ ఉత్తరాల్లో వ్రాసింది. నాకు 7 ఏండ్ల క్రింద వివాహమైంది. నా భార్య సావిత్రికీ, పుష్పలలితకు దగ్గర బంధుత్వం కూడా ఉంది. సావిత్రి చాలా ఏండ్లనుంచి ఖాయిలా మనిషి అయి ఉండడంవల్ల, నాకూ పుష్పలలితకూ మధ్య ప్రేమ అభివృద్ధి కావడానికి తనే దోహదం చేసింది. పుష్పలలిత తన ఉత్తరాల్లో తను నా భార్యనసే కూడా వ్రాస్తూండేది. కాని మా వివాహం ఆమె తండ్రికీ, యింకా మేనమామకూ ఎంత మాత్రము యిష్టం లేదు.

ఆమె వ్రాసిన ఉత్తరాలుచూచి ఆలస్తేఆమె వ్రాసినట్లు ప్రమాదం సంభవిస్తుందేమోననీ, గత అగస్టు 30 న నేనూ, ఆమే రాజమండ్రీ నుండి బయలుదేరి ప్రయాగ (అలహాబాదు), వెళ్లిపోయాం, అక్కడ పుణ్యత్రివేణీ సంగమంలో హిందూవిధుల ప్రకారం ఒకరినొకరు వరిణయం చేసుకొన్నాము. ఒక పురోహితుడు, వివాహం చేయించాడు. ఆనాడే ఈవిషయం యింటికద్ద అందరికీ తెలియపరుస్తూ ఉత్తరాలువ్రాసి తర్వాత యింటికి వచ్చాం.

కాని యింటికి రాగానే, పుష్పలలితి తండ్రి మరి కొందరి సహాయంతో మా యింటిమీదపడి బలాత్కారంగా నా భార్యను తీసికొనిపోయి, ఎవరికీ తెలియకుండా దాచివేశారు. వారామెను మరొకనికిచ్చి పెండ్లిచేయ తలుస్తున్నట్లు కూడా వింటున్నాను. అలా చేసినట్లయితే యిదివరలో వ్రాసినట్లు నాభార్య ప్రాణాలను లెగించి దుస్సాహసం చేస్తుందేమోనని భయంగా ఉంది కనుక వెంటనే నాభార్యను కోర్టుఎదుట హాజరుపర్చి నా స్వాధీనం చేయించవలసిందిఅని నాగభూషణం తెలుపుకున్నాడు. తను తెల్పిన విషయాలు రుజువుచేసేందుకు పుష్ప లలిత తనకు వ్రాసిన సుదీర్ఘమైన ప్రేమలేఖల కొన్నింటిని నాగభూషణం కోర్టులో దాఖలు జేశాడు.

ఈ కోర్టువారి ఆర్డరుప్రకారం సంగళవారం పుష్ప లలిత తండ్రి ఆమెను కోర్టు ఎదుట హాజరుపర్చాడు. నాగభూషణం, పుష్పలలితా, ఒకరినొకరు ధర్మశాస్త్రాను సారం వివాహమాడామని కోర్టువారి ఎదుట తెలిపితే, వారిద్దరినీ ఎకం చేయడానికి తన అభ్యంతరమేమీ లేదని తండ్రి తెలిపారు.

దానిమీద కోర్టువారు పుష్పలలితను ప్రశ్నించగా, ఆమె, తాను నాగభూషణాన్ని గాఢంగా ప్రేమిస్తున్నాననీ, అతన్ని అలహాబాదులో యథావిధిగా పెండ్లాడినాననీ, తర్వాత భార్యాభర్తలుగా ఇరువురూ కాపురం చేశామనీ, తను తనభర్తతో నివసింపకోరుతున్నాననీ విశదంగా తెలిపింది.

దానిమీద జడ్జీగారు పుష్పలలిత వివాహం చేసుకొనేనిమయంలో యుక్తవయస్సు గల్గియున్నా యితరవిషయముల కింకా మైనరేగనుక, ఆమెభావ్యత భర్త నాగభూషణం వహించాలనీ, ఆ ప్రకారం ఆమెను కోర్టులో నాగభూషణానికి అప్పజెప్పాలనీ ఉత్తరువిచ్చారు. ఆప్రకారం పుష్పలలిత, నాగభూషణం చేయీచేయీ పట్టుకొని సానందంతో కోర్టుహాలునుండి నిర్గమించారు.

ఈశుభాంతం వీక్షించడానికి హాజరైన వందలకొలది ప్రేక్షకుల ముఖాలమీద కూడా చిరునవ్వు తాండవించింది.

దానిలో పిటీషనరు తరపున శ్రీ అడవి రామారావుగారు, బాలికతండ్రి తరపున శ్రీ నదలవాడ చక్రధరరావుగారూ వాదించారు.

ఇండొనీషియా నుంచి భారతదేశానికి బియ్యం రవాణా

సింగపూర్, అక్టోబరు 3: జావా అంతర్భాగంనుంచిభారతదేశానికి బియ్యం త్వర్వరగా ఎగుమతి కావలందులకై, బ్రిటిష్ ప్రభుత్వమువారు ఇండొనీషియా ప్రభుత్వమునకు రవాణా సౌకర్యములను ఏర్పాటు చేయడానికి అంగీకరించారని లార్డు కిల్లర్న్ ప్రకటించాడు. బ్రిటిషు ప్రభుత్వమువారు నెలకు 1600 టన్నుల బొగ్గును, 200 లారీలను ఇండొనీషియా ప్రభుత్వమునకు విడుదల చేయ దలిచారని అతడు చెల్లడించాడు.

కరాచిలో దిగుమతి

కరాచి, అక్టోబరు 5: 18000 టన్నుల తిండి గింజలతో ఈ రోజున రెండు ఓడలు కరాచీ రేవు చేరినవి. ఇందులో తొమ్మిదివేల టన్నుల గోధుమ ఆస్ట్రేలియా నుంచి వచ్చింది. ఈ ఆస్ట్రేలియా గోధుమలను తిండిగింజలు తరుగుగా ఉన్న ప్రాంతాలకు సరఫరా చేస్తారు. రెండో ఓడ 9 వేల టన్నుల ఓటుధాన్యముతో కనడా నుంచి వచ్చింది.

అమెరికానుంచి గోధుమ

బొంబాయి, అక్టోబరు 3: జోసెఫ్ ఎస్. టెర్రెల్ అనే అమెరికా నౌకమీద బొంబాయి రాష్ట్రానికి 8,500 టన్నుల గోధుమ దిగుమతి అయింది.

బరిస్సానుండి బియ్యం

మదరాసు, అక్టోబరు 5: బరిస్సానుండి చెన్నరాజధానికి బియ్యము రవాణాగూర్చి అక్కడి అధికారులతో సంప్రతించి ఆ పని తొందరగా జరుగునట్లు చూడటానికి మదరాసు ప్రభుత్వపు అడిషనల్ ఆహార మంత్రి శ్రీ రాఘవమీనన్ గారు నిన్నరాత్రి కటకం వెళ్లారు. వారివెంట సివిలు సప్లయిల డిప్యూటీ కమిషనరు ఏ. డి. క్రాంబీ గారుకూడా వెళ్లారు.

ఆర్ట్ ఇన్ ఇండస్ట్రీ
ప్రదర్శనము, 1946.

దేశమునంతటివల సంభవించిన ఒడుదుడుకులను గమనించి పైన తెల్పిన ప్రదర్శనమును పోటీచేయుటకు ఎంట్రీలు పంపు వ్యవధి పొడిగింపబడినది. ఎంట్రీలు అక్టోబరు 15 వ తేదీనాటికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్టు ఇన్ ఇండస్ట్రీ, టాజ్ మహల్ హోటల్, బొంబాయికాని, ఇక్కడకు బట్వాడా చేయుటకు గాను కరాచి, లాహోరు, ఢిల్లీ, లక్నో, పాట్నా, కలకత్తా, మద్రాసులలోనున్న బ్రాంచిఆఫీసులకుగాని పంపవలెను. ఆర్టిస్ట్రీ హౌస్, 15 పార్కువీధి, కలకత్తాలోనున్న ఇన్‌సిట్యూటు ఆఫీసులకు నేరుగా పంపు ఎంట్రీలు నవంబరు 1 వ తేదీ వరకు తీసికొనబడును.

హరిజన్ M. L. A కావలెను

మా వైద్యశాలయందు పాకీపని చేయుచున్న, అందవతియైన అనాథ బాలికను వివాహము, యిష్టమైనచో ఆమె వృత్తియందు సహాయపడుచుగనుండుటకు సంఘ సంస్కర్తయు, దీనజనోద్ధారకుడును, అగు హరిజన్ M. L. A. కావలెను.

వివరములకు క్రింది అడ్రసుకు వ్రాయవలెను.

డాక్టరు శిష్ట్లా సుబ్రహ్మణ్యశాస్త్రి,
గుంటూరు.

వేలంనోటీసు

ఆయుర్వేద వైద్యులకు తరుణము

ఈ క్రింది అడ్రసువారివద్ద 17-10-46 తేదీన వుదయం 10 గంటలు నుంచి సాయంత్రం 5 గంటలు వరకు బ్రహ్మస్త్రము, పూర్ణ చంద్రోదయము, వజ్రరాజౌషధములు 40 రకములు సుమారు 1000 సీసాలున్నవి, యిచ్చుపెట్టె బంగారు వస్తువులు వజ్రాలు డోనుగ్రామం ఈ క్రింది అడ్రసువారివద్ద వేలం వేయబడును. వేలం షరతులు ఈ క్రింది అడ్రసువారికి వ్రాసి తెలుసుకోవచ్చును.

డోను శ్రీ బుగ్గరామేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తలు.
బెల్లంకొండ నామగిరెయ్య,
కోట్రికె వెంకటస్వామిశెట్టి

6 SHOT REVOLVERS
NO LICENCE REQUIRED
AUTOMATIC REPEATER



దొంగలను, అడవిమృగములను భయపెట్టుటకు ఆటోమాటిక్ 8షీటరు. నిజమైన 8వాల్వరువలె ఆరుసార్లు, గొప్పశబ్దముతో ప్రేలి, నవ్వులుగూడ వచ్చును. అవసరానికి ప్రతి కుటుంబములో ఒకటి వుండవలెను. లైసెన్సు అక్కరలేదు. ఖరీదు నెం. 7777 రు 6-8 లు 35 గుండ్లు ఉచితము. నెం. 8888 రు 7-18 95 గుండ్లు ఉచితము. నెం. 9999 రు 8-12 లు 55 గుండ్లు ఉచితము. అధికంగా 400 గుండ్లు రు 5/-లు ఆయులు రు 1-4లు పోస్టేజి అదనం.

UNITED TRADERS,
P. B. 243, CAWNPORE.

జె. డబ్ల్యు. డిపాస్ గ్రైవటానిక్
విదేశవస్తు వేమీ లేనిది

బిడ్డల ఆరోగ్యమునకు

పసిపిల్లల వైద్యమున ప్రత్యేక నిపుణులు డాక్టర్ ఐ. యస్. యస్.- ఆర్. ఐ. యం. పి. గారు మూలికలతో తయారు జేయుటచే ఏ వ్యాధులనైన నివారణ చేసి సర్వ ఇంద్రియములకు బలము గలిగించు మన్నది. మొదటి మోతాదుతోనే గుణము జేయును. ఒకసారి ఉపయోగించిన వారు యితర రకముల నక్కర లేదనుచున్నారు.

చూనాంతలు, బాలింతలు గూడ సుపయోగింపవచ్చును. వివరము అన్ని సీసాలో గలవు. డాక్టరుగారి ఫోటో గుర్తు చూచి కొనుడు.

మందుల పాపులంగాక అన్ని అంగళ్లలోనూ రు 1-8-0 కు మించకుండా అమ్మెదరు.

గుణము తెలుసుకొనుటకు
కాంపిలు సీసా రు 0-5-0.

వర్తకులకు ప్రత్యేక సౌకర్యములున్నవి. వాని తెలుసుకోండి.

జేజంట్సు:
వి. యస్. నారాయణ సన్సు,
హెడ్ ఆఫీసు, కాకినాడ.
వి. రాజగోపాలన్,
బజ్రైన్ వీధి, జి.టి. మద్రాసు.

కావలెను

ఆయిలు ఇంజనులు, జిన్స్, కావలసియున్నవి. అమ్మజూపువారు వర వగయిరా వివరములతో యీ క్రింది అడ్రసునకు వ్రాయవలెను.

ది నేషనల్ యింజనీరింగు వర్క్సు,
చోడే అప్పారావు.
కాకినాడ.

(1)

గాలియూతగ్రంథకర్తగారి
దివ్యచూర్ణాలు
మొండివ్యాధులనుఖండించును
యోగి. యస్. వి. ఆచార్యులు, శింగరాయకొండ. నెల్లూరుజిల్లా.

టెంపరేచరు

మీ టెంపరేచరు 102 కు ఎక్కువయిన ముందుబాధ పడునది మీ కేశములు. మీకు చిన్నమ్మ వారయినను యిన్ఫ్లూయంజా, టైఫాయిడ్ అయినను లేక న్యూమోనియా జాడ్యమయినను మరే జాడ్యమయినను, పెద్ద జ్వరమునకు తడుపరి శిరోజములు అమితముగా నూడిపోవును. జ్వరమెంత కొద్దిదైనను జుట్టు రాలుట సత్యము. దానిని నివారించు ప్రయత్నము చేయకపోయినచో అటులనే రాలుచుండును.

అట్టి ఆపదల నాహ్వానింపకుడు. ఇప్పుడే కేశవర్ధినితో మీ తలవెంట్రుకలను రక్షించుకొనుడు. జాడ్యము మీ కురులను ఎంత చిన్నవిగా చేసినను సరియే కేశవర్ధిని మీ కేశములను పొడవుగాను సమృద్ధిగాను చేయును.

కేశవర్ధిని

యిప్పుడెందు కుపయోగించకూడదు ?

అసలురకము కేశవర్ధినిమాత్రమే అడిగివాడుము. ఇతర నకలునూనెలను వాడవద్దు.

కేశవర్ధిని అరాలు 0-12-0 కేశవర్ధిని షాంపూ అరాలు 0-12-0 కేశవర్ధిని క్రీం రూ. 1-0-0

ప్యాకింగు పోస్టేజి అధికము. వర్తకు లందరివద్దను దొరుకును లేక

సౌత్ యిండియా కెమికల్సు,

158, తిరువెంకటస్వామి రోడ్డు, ఆర్. యస్. పురము - కోయంబత్తూరు.

అసలు కేశవర్ధిని మాత్రమే కొని వాడండి. ఇతర నకలు నూనెలను వాడవద్దు.

శక్తినష్టము ప్రాణనష్టము



స్త్రీపురుష సంబంధ చిరకాల వ్యాధులను కుధుర్చుటలో సుప్రసిద్ధ సెక్సుస్పెషలిస్టు అయిన డాక్టరు నారాను నారూహాస్పిటల్ 24, బ్రాడ్వే, జి. టి. మద్రాసునందు సంప్రదించుము.

హాస్పిటలు తెరచియుండుకాలము

మామూలు రోజులలో ఉ॥ 8 మొదలు 12 వరకు, సా॥ 4 మొదలు 8 వరకు.
శని, ఆదివారములలో ఉ॥ 8 మొదలు 12 వరకు మాత్రమే.

N. B. చికిత్స రహస్యముగా నుంచబడును. జవాబుకు తపాలాబిళ్లలు పంపుడు. వరిబీజము, మూలశంక వ్యాధులు, శస్త్రచికిత్స లేకుండా వారము రోజులలో కుదుర్చబడును. నెం. 8



ప్రయాణం కష్టతరమైన విషమ ప్రదేశాలలో?

డన్‌లప్ జైంట్ టైరులు ప్రయాణించగలవు

ఎందువల్ల ననగా. ప్రతి టైరు

"డ్యూరోకార్డు"

ఉపయోగించి తయారు చేయబడినది

ఇది చాలా శక్తివంతమైన టైరు దారము DK-281-TG

డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిగారి సన్సు

రాజమండ్రి (M.S.M.RY)

మా 250 రకముల శాస్త్రీయౌషధములును మాఅనుభూతమందులనుమార్గంధములునుమావద్దను మావేజంట్లుఅందరివద్దనువల్లప్పుడుసిద్ధముగనుండును

N.B:- మాకుఆంధ్రదేశమందు సుమారు 100 ఏజన్సీలుకలవు.

మానవకోటి సఖ్యతే వినాశనివారణమార్గం

సర్ రాధాకృష్ణపండితుని ఉపదేశము

చెన్నపురి, అక్టోబరు 5: మానవులంతా ఒక కుటుంబమనీ ప్రపంచమంతా ఒక ఇల్లనీ భావించుటయే సంగ్రామ నివారణమార్గమనీ, సర్ రాధాకృష్ణన్‌గారు నిన్న సాయంత్రం గోఖలే హాలులో గాంధీశిక పుస్తక ప్రచురణ సంఘమును ఆరంభించుచూ చెప్పిరి. శ్రీమతి దాక్షాయణి, జి. ఎ. నటేశన్ గారలు స్వాగతము చెప్పిరి.

సర్ రాధాకృష్ణ పండితులు తమ ప్రసంగమున ఇట్లు చెప్పిరి:

గాంధీమహాత్ముని జీవితము, ఆయన కృషి ఒక నూత్న ప్రపంచమును, ఒక నూత్న శకమును, నూత్న పరిణామమును కలుగజేసి, ఒకవి నూత్న ప్రాధాన్యమును తెచ్చినవి. సంగ్రామ మున్నంతసేపు నూత్న ప్రపంచమునుగూర్చియే మనము మాట్లాడుచుః టిమి గొప్ప ఆదర్శముల ప్రకటించి, సామాన్యులచే త్యాగముల చేయించి, శాంతి కలాపకొండ వచ్చువరికి ఆ ప్రకటనల దిగమ్రింగుచున్నారు. ఆ వాగ్దానముల పాలించుటకు, ప్రమాణములు నెరవేర్చుటకు ప్రముఖ రాజకీయ వేత్తలు తలలు పట్టుకొనుచున్నారు. గత సంగ్రామానంతరముగూడా ఇట్లే జరిగినది. మానవకోటి రక్షణ మార్గాన్వేషణకై ప్యారిసులో తర్జన భర్జనలు చేయుచున్నారు. స్వరాజ్యము లేనివారు, లేమిచే బాధపడేవారు లేకుండ చేసెదమని యున్నారు.

నిరస్త్ర సమస్య

ప్రజల దుర్భిక్షులపాల్జేసి చంపువాతావరణము ఏర్పరిచినారు. దురాక్రమణ కాంక్ష కలిగిన జర్మనీ మున్నగు రాజ్యముల నిరస్త్రమొనర్చి, చిన్నరాజ్యములకు రక్షపెట్టెదమనీ, భావిశాంతికి భంగము వాటిల్లకుండ చేసెదమనీ పునః ఆర్భాటములు చేయుచున్నారు. కాని క్రిటన్, రష్యా, అమెరికాలు అస్త్రసన్యాసమొనర్చు సూచనలేమైన ఉన్నవా? మూడవయుద్ధము వచ్చునా, రాదాఅన్నది కాదు, ప్రస్తుతసమస్య? ఎంత త్వరలో నన్నదే (నవ్వు) శాంతి కామియగు మానవకోటి శాంతిప్రపంచము నెందుకు సృష్టించుకొన లేకున్నది? ఇప్పుడు మనముక నైతిక ప్రతిబంధన నెదుర్కొనుచున్నాము. ప్రపంచము అజ్ఞానాంధకారమునబడి కొట్టుమిట్లాడుచున్నది. యుద్ధకాలమున పలికిన మహితాదర్శముల యుద్ధానంతరము మట్టిపాలొనర్చుట పరిపాటి అయినది.

నిజమైన ప్రజాస్వామ్యము

నిజమైన ప్రజాస్వామ్యమేది? ప్రపంచము ప్రజాస్వామ్య భావముల ముందుకు పోవలెనన్న ప్రభుత్వము, జాతిగాక, ఆత్మశక్తి గొప్పదని గుర్తించవలెను. మహాత్ముడు తన విధానమును గుడ్డిగా అనుసరింపమనుటలేదు. సిద్ధాంతములచాటి, వాటిని ప్రపంచ మహారాజ్యములు భంగపుచ్చుట వల్లనే నేడు ప్రపంచమున ఇట్టి నైతిక పతనము, అరాచకము, ప్రాప్తించినవి. దానిని సత్యమైన మార్గమున బెట్టవలెనన్న, మానవులకు మానవకోటి యొక్క తమ యొక్క పవిత్రతత్వమును గ్రహించునట్లు చేయవలెను. మానవుడు తను స్వేచ్ఛానువర్తుడై, పరునికి కంటకము గాకుండా బ్రతకవలెనను భావమును గుర్తించవలెను. అదియే ప్రజాస్వామ్యము. అదియొక రాజకీయ వ్యవస్థకాదు. మానవునియొక్క ఆధ్యాత్మికహంక. మానవుడు తనకు తన బాధ్యతను గమనించవలెను.

ఒక నాగరికత అంతమగుటతో చరిత్రయే ముగిసినదనుకొనరాదు. మానవచరిత్రలో నూత్న అధ్యాయము ప్రారంభమైనదనుకొనవలెను. మానవసహోదరత్వము ప్రధానమైనదనియు, జరగవలసిన యుద్ధములు సంగ్రామరంగమునగావనీ, అంతరంగమున అనియు, మనస్సులు మారవలెననియు, మనస్సులు మారనిదే ప్రపంచము మారదనియు చెప్పినాడు. దేశమున సాంఘిక, ఆర్థిక విప్లవము రావలెను. హిందూ ముస్లిం సఖ్యత కిదొక మార్గము. దూరమున నున్న పశువుగా కనిపించుచున్న శత్రువు దగ్గిరకు వచ్చిన మనసోదరునిగనే తెలుసుకొనగలము. భాగ్యవంతునికి పేదవానికి ఉన్నదూరము తగ్గించుటవల్లను, అస్పృశ్యతను నివారించుటవల్లను హిందూ ముస్లిములు ఏకోదరులని గుర్తించుటవల్లను, ముస్లింలు ముస్లింరాజ్యసమాఖ్యకలను విస్మరించి మనమందరము ఏక సంప్రదాయకులమనియే గ్రహించగలరు. నేడు కావలసిన గ్రంథములు మానవకోటి విమోచనకు యుక్తముగా ఆలోచించి, జాగ్రత్తగా వ్రాయవలసి ఉన్నది".

శ్రీ కుంకర్ణిపాటి నృత్యముతో సభ ముగిసెను.

మద్యపాననిషేధ కార్యక్రమారంభం

అనంతపురంలో

అక్టోబరు 6: మద్యనిషేధము ప్రారంభించుటకో నిన్న సాయంకాలం అనంతపురం కల్లంగడిని శుభ్రపరచి ఫలహారశాలగా మార్చిరి. పూర్వము కల్లు అమ్మి చుండెడివేళకి బజ్జీబోండా పానీయములు త్రాగుబోతు లందరికి ఉచితముగా ప్రభుత్వ మంత్రి శ్రీ భాష్యంగారి సమక్షమున పంచిపెట్టబడెను.

రేణిగుంటలో

అక్టోబరు 2: ఇక్కడనిన్నటిదినం సాయంకాలం మద్యపాన నిషేధ ప్రారంభోత్సవం మద్రాసు శాసన సభాసభ్యులు శ్రీ టి. కే. టి. యస్. ఆర్. తాతాచారి గారిచే జరుపబడినది. ఊరేగింపు మొదలైనవి అయిన పిమ్మట శ్రీ తాతాచారిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది.

మొగిలి వెంకటగిరి

అక్టోబర్ 1-న మొగిలి వెంకటగిరి, బంగారుపాళ్యం కాంగ్రెసుసంఘమువారు మద్యహాననిషేధోత్సవమును జరిపి త్రాగుడు అలవాటుగలవార్లకు త్రాగుడుగల్లు కలుసు చెడుగులనుగురించి వుపన్యసించి పానకము. మజ్జిగ పంచిపెట్టిరి.

గుంతకల్లు

అక్టోబరు 2: మద్యపాననిషేధము అమలు జరుపబడు సందర్భములో ఇక్కడ నిన్న ప్రొద్దున కల్లు దుకాణము నందు ఊరేగింపుజరిగినది. సాయంకాలము కల్లుదుకాణమువద్ద తేనీరు పానీయ మొసంగబడెను. మద్యనిషేధమువల్ల చాల బీదకుటుంబములు బాగుపడుచున్నవనియు ఆనంతపురంజిల్లా చాలమట్టుకు మేలుపొందవచ్చునని యు వుపన్యసించిరి.

తిరుపతిలో

అక్టోబరు 2: తిరుపతి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి. యస్. గురువారెడ్డిగారి అధ్యక్షతన నిన్నటిదినం సాయంకాలం జరిగిన బహిరంగసభలో మద్యపాన నిషేధం ప్రారంభోత్సవము జరుపబడినది. సంగిరి స్పెషల్ డెవలప్‌మెంటు ఉద్యోగి శ్రీ లక్ష్మీకాంతంగారు, ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ కార్యదర్శి శ్రీమతి అన్నే రాజ్యంగారు మద్రాసు శాసనసభ సభ్యులు శ్రీ టి. కే. టి. యస్. ఆర్. తాతాచారిగారు ఇంకకొందరు మద్యపాన నిషేధము గురించియు దీనిని జయప్రదముగా జరుపుటకు ప్రజలసహకారం కావలెననియు, ఉపన్యసించిరి. బహిరంగ సభకు మునుపు ఊరేగింపులు తేనీరు ఇవ్వడము అయినవి. చంద్రగిరి డెప్యుటి కలెక్టర్ శ్రీ వెంకటేశ్వర్లుగారున్ను ఇంక అనేక ప్రభుత్వోద్యోగులు హాజరై యుండిరి. (స్వ. వి)

హిందూపురంలో

ప్రభుత్వమువారు శాసించిన మద్యపాన నిరోధక చట్టప్రకారం నిన్నటిరోజు స్థానిక అధికార, అనధికార, కాంగ్రెసు సంఘమువారు కలిసి యేర్పాటుచేసుకొన్న కార్యక్రమము మేరకు, ఉదయం పుర ప్రముఖులు, అధికార్లతో ఊరేగింపుచాల వైభవముగ జరిపి, 10 ఘంటలకు తాలూకాఫీసుముద్ద బహిరంగసభజరిపిరి. అందు శ్రీ కల్లూరు సుబ్బరావు, ఎం. ఎస్. అశ్వద్ధయ్య, టి. గురుమూర్తి, ఎం. మసూద్ అలీ, కె. వి శేషయ్యగార్లు పాన నిషేధ శాసనాన్ని అమలుజరిపిన కాంగ్రెసు మంత్రివర్గాన్ని అభినందించుచు, త్రాగుడు యొక్క ఫలితాన్ని గూర్చి తెలియజేసిరి. సర్కిల్ ఇన్‌స్పెక్టరు, నాగభూషణరావుగారు పాననిషేధ చట్టం గురించి వివరించిరి.

తరువాత సాయంకాలం స్థానిక కల్లుదుకాణంవద్ద కోలాటాలు జరిగి నిత్యము త్రాగుడు అలవడినవారికి తేనీరును పంచిరి. కల్లుదుకాణం వేలం దారైన ఖాన్ బహదూర్ బుడన్ సాహేబ్‌గారు కల్లుతాగే స్త్రీలకందరికీ చీరలు, రవికెలు, ఫలములు ఉచితంగా శ్రీ కల్లూరు సుబ్బారావుగారి చే పంపకము చేయించిరి.

ఆంధ్రరాష్ట్ర ఫార్వర్డుబ్లాక్ నిర్మాణము

శ్రీ పేటబాషయ్య ప్రకటన

బెజవాడ, అక్టోబరు 1: ప్రభుత్వము, ఫార్వర్డు బ్లాక్‌పై నిషేధము తొలగించిన దాది, అఖిలభారత ఫార్వర్డుబ్లాక్ సెక్రటరీట్, బొంబాయిలో ఫార్వర్డుబ్లాకు సెంట్రల్ ఆఫీసును, ప్రారంభించి, దేశమొత్తమునిమీద, ఫార్వర్డు బ్లాకు పార్టీ నిర్మాణానికై పూనుకున్నది

గనుక, ఫార్వర్డుబ్లాక్ ఆశయములతో ఏకీభవించి, ఫార్వర్డుబ్లాక్‌లో చేరదలచు, స్వాతంత్ర్య వీరులెల్లరు, రాష్ట్ర ఫార్వర్డు బ్లాక్ కార్యాలయము (బెజవాడ) తో వెంటనే సంప్రదించ వలయునని కోరుచున్నాను.

టౌనరీ కార్మికుల కష్టనిష్ఠూరాలు

నారాయణస్వామినాయుడుగారి విచారణ

విజయనగరం, అక్టోబర్ 1: మద్రాస్ ప్రభుత్వ తోళ్లపరిశ్రమల కర్మాగారాల కార్మిక పరిస్థితి విచారణకర్త రావుబహదూర్ డా॥ బి. వి. నారాయణస్వామి నాయుడుగారు యిచ్చటి తోళ్లగోదాములలోని పనివారల ఉద్యోగ పరిస్థితి విచారించుటకు ఇచ్చటికి వచ్చినారు.

టేనరీ పనివార్ల సంఘ అధ్యక్ష కార్యదర్శులకును టేనరీమ్యాంట్స్ ఎసోసేషన్ అధ్యక్ష కార్యదర్శులకును ఇంటర్వ్యూలిచ్చి పనివార్ల యజమానుల, కష్ట, నిష్ఠూరాలను తెల్సుకొన్నారు. తోళ్లగోదాముల పనివారల స్థితిగతులను స్వయంగా చూచారు. పనివారు తమకు జీతం 11 రూపాయలకు మించిలేదని, కరువుకారణంగా, ధరలు పెరిగిన కారణముగా, జీవితపరిమాణం, 3 రెట్లుగా పెరిగినను, కరువుభత్యం, తగినంతగాలేదని, జబ్బుపడినప్పుడు ఆర్థికసహాయం, వైద్యసౌకర్యములు, జీతముపై శలవులు, విద్యాసౌకర్యములు, గృహనిర్మాణం మొదలైన సదుపాయములు లేవి, లేవనియు, జీవితములను మిసుల దుర్భరముగా గడపుచున్నామని చెప్పుకొన్నారు.

టేనరీపనివార్ల సంఘ ఆఫీసును, చూచిన సందర్భాన ఏర్పాటయిన సంఘ వర్కింగ్ కమిటీ, సమావేశములో, పనివారల తరపున మెమోరాండము నొకదానిని, సంఘకార్యదర్శి ఏ. ఏ. ఆర్. మూర్తిగారు చదివి వారికి సమర్పించారు.

డా॥ నారాయణస్వామినాయుడుగారు బదులుపలుకుతూ, ప్రభుత్వం, పారిశ్రామిక కార్మికుల జీవనప్రమాణ పరిస్థితి బాగుపరచనెంచి పారిశ్రామిక విచారణ న్యాయస్థానాలు ఏర్పాటుచేసిందనీ, తోళ్ల పనివారల మేలును, సహృదయపూర్వకముగా కోరుతున్నానని ప్రభుత్వానికి తోళ్లపనివారల జీవనప్రమాణాభివృద్ధికై, అనుగుణ్యమైన విధానమును సూచించి, ప్రత్యేక శ్రద్ధవహించి, తోళ్లపనివార్లకున్న కోర్కెలను 6 మాసాల్లో తీర్చుచేయిస్తానని, పనివారలిక యజమానులతో తగాయిదాలు పడకుండగను సమ్మెలు జరుపకుండగ నుండాలని, కార్మికులు, 'సమ్మెలుద్వారా ప్రభుత్వాన్ని అల్లరిచేయక, ప్రభుత్వానికి సహకారం చేయాలని అన్నారు.

కడప జిల్లాబోర్డు

నెహ్రూగారికి అభివందనములు

కడప, అక్టోబరు 1: సమావేశం మొన్నను జరిగిన కడపజిల్లాబోర్డు సమావేశములో అధ్యక్షులైన రా॥ బ॥ పి. రాఘవరెడ్డిగారు కేంద్రములో తాత్కాలిక జాతీయ ప్రభుత్వమును స్థాపించిన పండిత జవహర్లాల్ నెహ్రూగారిని అభినందించుచూ వారు భారతదేశమునకు సంపూర్ణ స్వాతంత్ర్యము సాధించుటకై తమ ఆరోగ్యమును చిరాయువును ప్రసాదించుగాక అని భగవంతుని ప్రార్థించుచూ ఉపాదించిన తీర్మానమును ఏకగ్రీవముగా అంగీకరింపబడెను.

తిరుపతిలో ప్రత్యేక విశ్వవిద్యాలయమును స్థాపించుటకై తమ చర్య గైకొన్నందులకు రాష్ట్రప్రభుత్వానికి కృతజ్ఞతను దెలుపుచూ రాయలసీమ జిల్లాలనన్నిటిని ఆవిశ్వవిద్యాలయములో చేర్చవలెనని కోరుచూ ఒక తీర్మానమున్ను, చెన్నపట్టణము బొంబాయిమధ్యపోవురైళ్లలో ప్రయాణముచేయుట చాల కష్టముగా ఉన్నందున వెంటనే గుత్తి, రేణిగుంటా ప్యాసింజరు రైళ్లను నడుపవలెనని యం. యస్. యం. రైల్వే అధికారులను ప్రార్థించుచూ మరొక తీర్మానమును అంగీకరింపబడెను.

స్థానిక హరిజన హాస్టలుకు రూ 50/- విరాళము ఒసగబడెను. దత్తమండలముల కుగాను ప్రత్యేకింపబడిన ఇంజనీరింగుకళాశాలను కడపలో స్థాపించు విషయము కూడ యోచింపబడునని ప్రభుత్వమువారు తెలిపినందులకు సంతసము తెలుపుచూ కడప రాయలసీమ జిల్లాలకు సుస్థలోవుండి రాకపోకలకు రైలు, బస్సులు కలిగి ఉన్నదనియు, తాత్కాలికముగా కడపలో ఇంజనీరింగు కళాశాలపెట్టుటకు తగుమైన భవనములు కలవనియు, శాశ్వతభవనములు కట్టుటకు మంచి విశాలమైన స్థలములు కలవనియు, కానట్లయ్యెడ పలో ఇంజనీరింగు కళాశాల స్థాపింపవలెనని యు ప్రభుత్వమువారిని కోరుచూ మరొక తీర్మానము ఆమోదింపబడెను.

జిల్లా అధికారుల సభ

జిల్లాకలెక్టరు శ్రీ ఆర్. యం. శేషాద్రిగారి అధ్యక్షత క్రింద సమావేశమైన జిల్లా అధికారుల సభలో ఈజిల్లాలో పశుసంతతి నివృద్ధిచేయుటకై సహకార పద్ధతులపై 20 కేంద్రములను స్థాపింపవలెనని జిల్లాపశువైద్య అధికారిగారు ఉపాదించినతీర్మానము ఆమోదింపబడెను. ఈజిల్లాలో ఎల్. టి. ట్రెయినింగు కళాశాల స్థాపింపవలెనని కోరుచూ మరొక తీర్మానము ఆమోదింపబడెను. స్వ. వి.

PHYNAZOL

The Ideal

SOLID DISINFECTANT

మెటల్ రంగెయిసర్సులో దొరకును.

½ పౌను డబ్బీ	రు	1/12/- ఒక్కొక్కటి
1 పౌను ..	..	3/4/- ..
5 పౌను ..	..	15/8/- ..
10 పౌన్లు ..	..	30/8/- ..
50 పౌన్లు ..	..	3/- పౌను ఒకటికి.

8 పౌన్సుల టిన్నులో డి. డి. టి. గూడ దొరకును టిన్ను 1 కి వెల రూ. 2-8-0.

వివరములకు:

INDIA WATERPROOFING & DYEING WORKS

డిస్ట్రిబ్యూటర్సు:—(1) మైసూర్ అండ్ కూర్గు మెనర్సు రములాల్ అండ్ కో. మైసూరు.
(2) మలబార్, కొచ్చిన్, తిరువాంకూరు.
కోయంబత్తూరు, వైగారు వీరగిరుల జిల్లాలు, మెనర్సు టి. వేన్సుకో. లిమిటెడ్. కోయంబత్తూరు.

ఆఫీసు పనివాళ్లు అలసట పోగొట్టుకొనవలెను

వర్తకం కోసము వరుగులెత్తడ మంటే, కష్టతరమైనపని అన్నమాట. అందువల్ల అధికమైన మానసిక శారీరకశక్తి వ్యయపడుచుతః అధికబలము చేకూర్చు కొనటానికి, జవసత్వముల నివ్వగలిగిన ఔషధం వారికి కావాలి. ఆ ఔషధము ప్రతి వైద్యుడూ 'వింకోలా' అనే జవాబిస్తాడు. S. T. V.

అలస్యమైనదా?

అన్నివిధములైన ఋతుబాధలకు దేవీమాత్రలు నమ్మకముగా పనిచేయును.

మంచి అనుభవము మీద తయారు చేసినవి. నిరపాయమైనవి. అమోఘమైన గుణము కలవి.

వెల రూ 6/- ప్రత్యేకము రూ -8-0.
ప్యాకింగు, పోస్టేజి వేరు.
స్టాకిస్టులు, ఏజెంట్లు కావలెను.

సీను అండ్ కో,
325, మింట్ వీధి, మద్రాసు.

మద్రాసు రాష్ట్రానికి సోల్ ఏజెంట్లు:
మెసర్సు: సి. హెచ్. నాథన్ & కో., 1/41, అయ్యప్పచెట్టివీధి, మద్రాసు. 1.

సీసాబిరడాలు

ప్రస్తుత ధరలు

నెంబర్లు	గ్రోసు ఖరీదు
000.00.0.1.2.3	అ. 12/-
4, 5, 6	డు. 1-0
7, 8, 9	డు. 1/12
6, 7 (షార్టు)	డు. 1-0
8, 9 (షార్టు)	డు. 1-4
14.15.16.17.18.19.20 (పెద్దవి మూతి బిరడాలు)	డు. 5-4

కనీసము రు 10/-లకు ఆర్డరు యివ్వవలెను. డెలివరి ఉచితము. స్టాకిస్టు ఏజంట్లకు ప్రత్యేక రేట్లు. బాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

COCHIN TRADING CO.,
Post Box 7803, CALCUTTA.

గుఱ్ఱం మార్కు

అవ్వాదాంజనము

అడవిదుంపన్న మానవకోటికి అమూల్యరాయిక ప్రసాది

అహమ్మదాంజన్ డిపో,
పో. బా. నెం. 654, రాయపేట, మద్రాసు

ఆంధ్రరహట్

60 అడుగుల లోతువరకు బావులలో నుంది నీరు తోడును.



బలిష్టమైన పనిముట్లు! హెచ్చుమన్నిక!

వక్కనిపనితనము! ఖర్చులేని నడక!! సరసమైన ధర!!!

జరీబు వ్యవసాయదారులకు నారింజతోటలకును, పసుపుతోటలకును, పొగాకుతోటలకును యింతలోతు బావులలోనుంది యైనను సులభముగా నీరుతోడుటకు 'ఆంధ్ర రహట్' మాత్రమే చాలా అనుకూలమైన మిషన్ అయియున్నది. అనాయాసముగాను, నిరపాయముగాను రెండెడ్లుగాని, దున్నపోతులుగాని పని చేయుటవల్ల మూడు మోటల నీరు సులభముగా తోడవచ్చును. రహట్‌ను వడుపుటకు ప్రతిరోజు కిరసనాయిలు లూబ్రికేటింగు ఆయిల్ మొదలగు ఇతరఖర్చులు ఏమిన్నికావు. పొమానులు యావత్తు దృఢమైన స్టీలు యాంగర్లుతోను, సాష్టింగుతోను తయారుచేయబడినవి. కాబట్టిరిపేరుఖర్చులుఅనవసరము. ఆంధ్ర రహట్ 4 సైజులలో తయారుచేయబడును. 1½, 2, 3, 4 గాలనుల తొక్కినట్ల బావిలోతునుబట్టి యియ్యబడును. నాలుగుఅడుగుల యెడ్డుతో తోడు నాలుగుమోటల వీడ్డ రెండు యెడ్డులతోనే వచ్చును.

మాన్యుఫాక్చరర్సు:

డైమెండు మెషీనరీ మాన్యుఫాక్చరింగు వర్క్సు, బెజవాడ.

ఏజంట్లు: ఆంధ్ర ఇంజనీరింగుకంపెనీ, ఇంజనీర్సు, బెజవాడ.

జి. సుబ్బరాజు, మేనేజరు, వై. ఎం. సి. సన్సు, పార్కురోడు, బెజవాడ.

ఎలా సిగరెట్లు

ఇండియా స్వంతము మీ స్వంతం కూడ.

GOLDEN TOBACCO CO.

GREENS ADVTG (GT 102.)

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., G. T., Madras.